


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 277 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 | వెల : 4/-




## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఆశాభావం

- ఈసారి అత్యధికంగా పోలింగ్ జరగడం మాకు కలిసొస్తుంది!
- 'మున్సిపల్'లో సత్తా చాటుతామని కమలం ధీమా
- పోలింగ్ శాతం పెరగడం తమకు కలిసొస్తుందని బీజేపీ అంచనా
- మంచి ఓట్లు, సీట్లు సాధిస్తామని బీజేపీ నాయకత్వం ఆశాభావం
- ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుందని భావన

హైదరాబాద్

మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని బీజేపీ పార్టీ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. పోలింగ్ సరళిని పరిశీలించిన పార్టీ రాష్ట్ర నాయకత్వం, అత్యధికంగా పోలింగ్ శాతం నమోదవడం తమకు ఈసారి కలిసొస్తుందని భావిస్తోంది. కాంగ్రెస్, బీజేపీ మధ్యే ప్రధాన పోటీ జరిగిందని, అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా

- మిగతా3లో

# 2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు



- 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయన్న సీఎం రేవంత్ రెడ్డి
- నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని వెల్లడి
- ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదిస్తానని దిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో ప్రకటన
- కిషన్‌రెడ్డి లేఖ రాస్తే ఫోన్‌ట్యాపింగ్ కేసు సీబీఐకి
- నిబంధనల ప్రకారమే సింగరేణి టెండర్లు

హైదరాబాద్

2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అప్పుడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని ఆయన వెల్లడించారు. నూటికి నూరు శాతం తన ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ లేదని స్పష్టం చేశారు. దిల్లీలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు వచ్చిందని, హైదరాబాద్ నగరాన్ని బుల్లెట్ ట్రైన్ హబ్‌గా మారుస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రమంత్రికి ఇచ్చామన్నారు. ఫ్యూచర్‌సిటీ, ఎయిర్‌పోర్టునకు సమీపంలో 500-700 ఎకరాలు ఇవ్వాలనుకుంటున్నామని వెల్లడించారు. అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టితీరుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నందమూరి తారకరామారావుకు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదిస్తానని తెలిపారు. నిబంధనల ప్రకారమే సింగరేణి టెండర్లు : 2018లో తెచ్చిన నిబంధనల ప్రకారమే

- మిగతా3లో

# నేడు మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు




- అధికారులకు ఈసీ దిశానిర్దేశం
- మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తిచేసిన ఈసీ
- శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి జరగనున్న ఓట్ల లెక్కింపు
- లెక్కింపు, ఫలితాల వెల్లడి ప్రక్రియపై అధికారులకు ఈసీ దిశానిర్దేశం
- కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, అభ్యర్థులు, వారి ఏజెంట్లకు మాత్రమే ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి అనుమతి

హైదరాబాద్

మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన ఓటర్ల తీర్పు శుక్రవారం వెల్లడి కానుంది. ఉదయం 8 గంటల 123 కేంద్రాల్లో లెక్కింపు జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీల్లో 28 లక్షల 4వేల 274 ఓట్లు 7 కార్పొరేషన్లలో లక్ష 5 వేల 132 ఓట్లు లెక్కించాల్సి ఉంది. స్ట్రాంగ్ రూముల్లో 16 వేల 31 బ్యాలెట్ బాక్సుల్లో ఓట్లను భద్రపరిచారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ, ఫలితాల వెల్లడికి సంబంధించిన మార్గదర్శకాలపై అధికారులకి రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానుంది. ఆ తర్వాత బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లు లెక్కిస్తారు. పోలింగ్ కేంద్రం వారీగా 25 బ్యాలెట్ పత్రాలని ఒక బండిల్‌గా చేసి లెక్కింపు చేపట్టనున్నారు. ఒక్కో రౌండ్‌కు 40 కట్టలు అంటే వెయ్యి ఓట్లను కౌంటింగ్ టేబుల్‌కు పంపిస్తారు. ఓట్లను ఏజెంట్లకు చూపించి అభ్యర్థుల వారీగా ట్రేలో వేస్తారు. అభ్యర్థులకు వచ్చిన ఓట్లను 100 చొప్పున బండిల్ చేస్తారు. రౌండ్లు, టేబుళ్ల వారీగా అభ్యర్థులు నోటా, చెల్లని ఓట్ల వివరాలు నమోదు చేసి చివరకి ఫలితాలు ప్రకటించనున్నారు.

- మిగతా3లో



## రేవంత్ రెడ్డికి విద్యార్థుల సమస్యలపై సమీక్షించే తీరిక లేకపోవడం సిగ్గుచేటు

- నిత్యం గాలి మోటార్లలో చక్కర్లు కొట్టే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గురుకులాల్లో నెలకొన్న అధ్వాన్న పరిస్థితులపై సమీక్షించే తీరిక లేకపోవడం విచారకరం
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉప నేత హరీశ్ రావు
- ఉస్మానియాకు వెళ్లి రిబ్బన్లు కట్ చేయడం తప్ప రెండున్నరేండ్లుగా చేసిన అభివృద్ధి ఏముంది?

హైదరాబాద్

రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక పాఠశాలలో భోజనంలో కల్తీ జరిగి అస్వస్థతపాలవుతున్న విద్యార్థులపై విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించే తీరికలేకపోవడం సిగ్గుచేటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉప నేత హరీశ్ రావు ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ మండలం ఎస్టీ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు కల్తీ ఆహారం మాకొద్దు అంటూ రోడ్డెక్కిన విషయం, హైదరాబాద్ నడిగడ్డపై ఉన్న ఉస్మానియా యూనివర్సిటీలో భోజనం బాగుండటం లేదని విద్యార్థుల నిరసనలపై ట్వీట్ ద్వారా ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం గాలి మోటార్లలో చక్కర్లు

- మిగతా3లో

## 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు రక్షణ శాఖ పచ్చజెండా



- కొత్తగా 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు పచ్చజెండా ఊపిన రక్షణ శాఖ
- కాంబాట్ క్షిపణుల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్
- కాంబాట్ క్షిపణులు, ఎయిర్‌షిప్ ఆధారిత హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్ల కొనుగోలుకు అనుమతి



## ఆదాయ పన్ను వసూళ్లు పెరగడం అంటే మధ్యతరగతి ప్రజలను అణచివేస్తున్నట్లు కాదు

- నిర్మలా సీతారామన్
- 2026-27 బడ్జెట్‌పై రాజ్యసభలో చర్చించిన కేంద్ర ఆర్థిక మంత్రి
- బడ్జెట్‌పై విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టిన నిర్మలా
- పన్ను వసూళ్ల పెరుగుదల ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతకు నిదర్శనమని వెల్లడి



## అమెరికా ట్రేడ్ డీల్ ఫ్యాక్ట్‌షీట్‌లో మార్పులు

- వాణిజ్య ఒప్పందంపై భారత్ కీలక ప్రకటన
- భారత్- యూఎస్ ట్రేడ్ డీల్ ఫ్యాక్ట్‌షీట్‌లో మార్పులు
- దీనిపై స్పందించిన భారత్
- ఈ వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్ అమలుకు ఇరుదేశాలు కలిసి పనిచేస్తున్నాయని వెల్లడి

# రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ముక్కలు చేయొద్దు

ప్రభుత్వ నిర్ణయాలతో రాజేంద్రనగర్ కు తీవ్ర నష్టం..
సైబరాబాద్ కార్పొరేషన్ లో విలినం చేసే వరకు పోరాటం..
హైదరాబాద్ కార్పొరేషన్ లో విలీనంపై కోర్టుకు వెళ్తాం..
ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బాధ్యత వహించాలి..
లేకుంటే ప్రజాక్షేత్రంలో నిలదీస్తాం.. స్థానిక ఎమ్మెల్యేకు పట్టని వైనం..
ప్రజల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని విలీనం చేయాలి...
రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి







**రాజేంద్రనగర్,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సీఎం రేవంత్ రెడ్డి ముక్కలుగా చేయాలని చూస్తున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని హైదరాబాద్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలనే తాజా జీవోను తాము తీవ్రంగా ఖండిన్నామన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని పలు డివిజన్ లను హైదరాబాద్ కార్పొరేషన్ లో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో విలీనాన్ని వ్యతిరేకిస్తూ గురువారం అత్తాపూర్ లో మాజీ కో ఆప్షన్ సభ్యులు కోలన్ సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రజల మనోభావాలను గౌరవించి రాజేంద్రనగర్ ను హైదరాబాద్ లో కలుపవద్దన్నారు.సైబరాబాద్‌ను ఒక కార్పొరేషన్‌గా హైదరాబాదును మరో కార్పొరేషన్‌గా విభజించే ప్రక్రియలో సింహభాగంగా ఉన్న రాజేంద్రనగర్ నియోజకవర్గంను చేర్చడం పూర్తిగా అన్యాయమని వివరించారు.ఇప్పటికే ఈఅంశంపై పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టామన్నారు.స్థానిక ఎమ్మెల్యేకు కూడా లేఖ ఇచ్చి జీహెచ్ఎంసీలో విలీనం చేయకుండా రాజేంద్రనగర్ ప్రత్యేకతను కాపాడాలని విజ్ఞప్తి చేశామన్నారు.అయినప్పటికీ ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా ముందుకు సాగుతోందన్నారు. రాజేంద్రనగర్‌ను ముక్కలు చేయడం వల్ల స్థానిక ప్రాంత విశిష్టత,అస్తిత్వం దెబ్బతింటుందన్నారు. ఒకవేళ మూడు కార్పొరేషన్లు చేయాల్సి వస్తే,రాజేంద్రనగర్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని స్పష్టంగా డిమాండ్ చేస్తున్నామన్నారు.హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా చేస్తే,జనాభా లెక్కలు,పరిపాలనా సౌలభ్యం డివిజన్ల సంఖ్య వంటి అంశాల్లో స్పష్టమైన లాజిక్ ఉండాలన్నారు. మేడ్చల్- మల్కాజ్గిరి 75 డివిజన్లు,సైబరాబాద్ 75 డివిజన్లు ఉంటే, హైదరాబాదుకు 150 డివిజన్లు ఎందుకు అని ప్రశ్నించారు. జనాభా సుమారు సమానంగా ఉంటే ఈ అసమానతకు కారణం ఏంటని,ఈ నిర్ణయంలో సాంకేతికత ఎక్కడ,పారదర్శకత ఎక్కడ,ప్రజలను అడగకుండా,స్థానిక శాసనసభ్యుల అభిప్రాయం తీసుకోకుండా ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. రాజేంద్రనగర్ ప్రజల మనోభావాలు తెలుసుకోవాల్సిన అవసరం లేదా అని మండిపడ్డారు. హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలిపిన తర్వాత తమ ప్రాంతానికి మేయర్ పదవి వస్తుందని హామీ ఇవ్వగలరా కనీసం కాంగ్రెస్ పార్టీ వ్యక్తికైనా వస్తుందని గ్యారెంటీ ఇవ్వగలరా అని ప్రశ్నించారు. ఒకవేళ వేరే వర్గానికి మేయర్ పదవి వెళ్తే, అభివృద్ధి నిధులు,ప్రణాళికలు సమానంగా అందుతాయా లేక మా ప్రాంతం పన్నులు కడితే,ప్రగతి వేరే ప్రాంతాలకు మళ్లుతుందా అని ప్రశ్నించారు. ఈ పునర్విభజన వెనుక ఎవరి ప్రయోజనాలున్నాయో ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. రాజేంద్రనగర్‌కు న్యాయం చేయాలని ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని తమ ప్రాంతానికి నష్టం కలిగించే ఏ నిర్ణయాన్నైనా తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ నాలుగు సార్లు గెలిచి బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన తర్వాత తమ ప్రాంతానికి జరుగుతున్న ఈ అన్యాయంపై నిజంగా ముఖ్యమంత్రితో మాట్లాడారా మీ మాటకు ప్రభుత్వం విలువ ఇస్తుందా? రాజేంద్రనగర్ ప్రయోజనాలు పక్కన పెట్టబడ్డాయా అని ప్రశ్నించారు.నిజంగా తమ ప్రాంత ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే ఈ విలీనాన్ని బహిరంగంగా వ్యతిరేకించాలన్నారు. ముఖ్యమంత్రిని కలిసి స్పష్టమైన హామీ తీసుకు రావాలన్నారు.లేదంటే ప్రజల్లో అనుమానాలు మరింత పెరుగుతాయన్నారు. అవసరమైతే కోర్టు ద్వారానైనా న్యాయం సాధిస్తామని అస్తిత్వం రాజకీయ హక్కులు,ప్రాంత గౌరవం కాపాడుకునే వరకు ఈ పోరాటం ఆగదని హెచ్చరించారు.

**హైదరాబాద్ కార్పొరేషన్ లో విలీనంపై కోర్టుకు వెళ్తాం..**

హైదరాబాద్ కార్పొరేషన్ లో రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని జిహెచ్ఎంసి సర్కిళ్ల విలీనంపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్తామని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. హైకోర్టు ద్వారా తమ ప్రాంతానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని త్వరలోనే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**ఎమ్మెల్యేనే బాధ్యత వహించాలి:**

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తీరుపై బీఆర్ఎస్ నేత కార్తీక్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. నియోజకవర్గం హైదరాబాద్ కార్పొరేషన్‌లో విలీనం కావడం వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని, దీనికి ఎమ్మెల్యేనే బాధ్యత వహించాలని దుయ్యబట్టారు. ప్రకాష్ గౌడ్ అధికార పార్టీలోకి వెళ్ళింది నియోజకవర్గ ప్రయోజనాల కోసమా లేక నష్టం చేయడానికా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల ప్రజల అస్తిత్వం ప్రమాదంలో పడిందని ఆరోపించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సీఎంని కోరినట్లు చెపుతున్నప్పటికీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ఎమ్మెల్యే మాట లెక్కచేయడం లేదని అర్థం అవుతుందన్నారు. ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. లేకుంటే ప్రజాక్షేత్రంలో ఆయనను నిలదీస్తామన్నారు. ప్రభుత్వం విలీన నిర్ణయాలను వెనక్కి తీసుకునే వరకు వదిలేది లేదని నియోజకవర్గంలోని అన్ని సంఘాలు, అసోసియేషన్లను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులకు అన్యాయం జరిగే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి

**సిపిఎం జిల్లా సహాయక కార్యదర్శి గౌరీ**



**వెల్దుర్తి,ఫిబ్రవరి12(సూర్యరేఖ):** కేంద్ర ప్రభుత్వం కార్మికులపాలిట మరణ శాసనంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా సహాయ కార్యదర్శి గౌరీ అన్నారు.గురువారం దేశవ్యాప్తంగా నిర్వహించిన సమ్మెలో భాగంగా మండల కేంద్రమైన వెల్దుర్తిలో సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి పలు వ్యాపార వాణిజ్య సంస్థలను మూసివేయించారు.అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద లేబర్ కోడులకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కార్మికుల కోసం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. 2025 బిబి జిరామ్ చట్టం విత్తన సవరణ బిల్లు ఎల్ఐసిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను కేంద్ర ప్రభుత్వం అనుమతించడం ఇలాంటి ప్రమాదకరమైన నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సులేమాన్ నగర్ డివిజన్‌లో సమస్యలు పరిష్కరించాలి

**డీసీని కోరిన బీఆర్ఎస్ నాయకులు**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి12(సూర్యరేఖ) :** ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ తరపున పని చేయడం జరుగుతుందని సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ జహీరుద్దీన్ అన్నారు.గురువారం జహీరుద్దీన్ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిస్మిల్లా హోటల్ వెనుక భాగంలో ఉన్న మహ్మూద్ నగర్ హసన్ నగర్ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ చెత్త డంపింగ్ సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.ఆ స్థలం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయించడం జరిగిందన్నారు.కానీ అక్కడ నిరంతరం చెత్త వేయడం వల్ల తీవ్ర అస్వచ్ఛత ఏర్పడి చిన్నారులు,వృద్ధుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు.వెంటనే డంపింగ్‌ను పూర్తిగా తొలగించి,కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రాబోయే పవిత్ర రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకుని మహ్మూద్ నగర్,హసన్ నగర్,వాడే మహ్మూద్,సులేమాన్ నగర్ ఏ చింతల్మెంట్ ప్రాంతాలలోని అన్ని మసీదుల పరిసరాల్లో ప్రత్యేక శుభ్రత శానిటేషన్ చర్యలు చేపట్టాలని కోరారు.మసీదుల వద్ద చెత్త తొలగింపు తాగునీటి సదుపాయం,వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సయ్యద్ అమీర్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహ్మాన్,మైనారిటీ అధ్యక్షుడు షేక్ అక్రమ్ సంయుక్త కార్యదర్శి మొహమ్మద్ ఇబ్రహీం,మొహమ్మద్ సలీం మొహమ్మద్ అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ కస్తూర్బా గురుకుల పాఠశాలలో నైట్ వాచ్ ఉమెన్ పోస్టు భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**ధన్వాడ,ఫిబ్రవరి12(సూర్యరేఖ) :** ధన్వాడ మండల కేంద్రంలోని కేజీబీవీ ధన్వాడలో నైట్ వాచ్ ఉమెన్ పోస్టు భర్తీ కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు మండల విద్యాధికారి గాయత్రి ఓ ప్రకటనలో తెలిపారు.పదవ తరగతి పూర్తిచేసి వయస్సు 40 సంవత్సరాలలోపు ఉండాలని వివరించారు.అర్హులైన వారు ఈ నెల 16 నుంచి 18 వ తేదీలోపు సాయంత్రం 4 గంటలలోపు ధన్వాడలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.వివరాలకోసం 8179119848 నెంబర్ లో సంప్రదించాలన్నారు.

## కల్లూరు మున్సిపాలిటీ పీఠం ఎవరికి దక్కేను...?

**నేడే మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ**
**తేలనున్న అభ్యర్థుల భవితవ్యం**
**టెన్షన్ లో పడ్డ అభ్యర్థులు**



**ఖమ్మం,ఫిబ్రవరి12(సూర్యరేఖ) :** పోలింగ్ ప్రక్రియపై బరిలో ఉన్న అభ్యర్థుల మధ్య ఓట్లు ఎవరికి ఎలా పడ్డాయి అన్నదానిపై అంచనాల్లో నిమగ్నమయ్యారు.ఇటివల జరిగిన ఎన్నికల ప్రక్రియలో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య పోటీ నువ్వా నేనా అనే పరిస్థితి నెలకొంది.ఈ పరిస్థితిలో మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు ఒకటి రెండు సీట్లు తేడా వచ్చే అవకాశాలు ఉన్నాయని భావించిన ప్రధాన రాజకీయ పార్టీలో బీఆర్ఎస్ అభ్యర్థులు క్యాంపు శిబిరానికి తరలి వెళ్లారు.అధికార పార్టీకి రాజకీయంగా పలు వార్డుల్లో బీఆర్ఎస్ కూడా గట్టిగా పోటీ ఇచ్చిందని సమాచారం.బీఆర్ఎస్ క్యాంపు రాజకీయాల పరిస్థితి చూస్తే పలు వార్డుల్లో అభ్యర్థుల మధ్య పోటీ ఉత్కంఠ భరితంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. రెబల్స్,స్వతంత్ర అభ్యర్థులు పలు వార్డుల్లో గట్టి పోటీ ఇచ్చారు.ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు స్వతంత్రుల ప్రభావం పోలింగ్ ప్రక్రియపై ఏ మెరుకు చూపుతుందని విశ్లేషించుకుంటున్నారు. గెలుపోటములకు పలు వార్డుల్లో క్రాసోటింగ్ ప్రభావం చూపే అవకాశం ఉంది.ప్రధాన పార్టీల్లో డబ్బు ప్రభావం విపరీతంగా చూపించింది. అయినప్పటికీ ఓటర్లు విజ్ఞతతో ఇరువైపులా డబ్బులు దండుకొని బరిలో ఉన్న అభ్యర్థుల గుణగణాలు వ్యక్తిత్వాలు సమాజాన్ని ప్రభావితం చేసే అంశాలను పరిగణనకు తీసుకొని బ్యాలెట్ బాక్స్ లో ఓటర్లు రహస్యంగా ఓటు ముద్ర వేసి గట్టిగా గుణపాఠం చెప్పారని సమాచారం.

## నేను పిల్లిని కాదు టైగర్‌ను మున్సిపల్ ఎన్నికల్లో పోలీసులు,అధికారులు కాంగ్రెస్ పార్టీకి కొమ్ము కాశారు

**సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**ఖమ్మం,ఫిబ్రవరి12 (సూర్యరేఖ) :** కేవలం రేవంత్ రెడ్డితో ఉన్న స్నేహం కారణంగానే రెండేళ్లుగా నాకు ఎన్నో అవమానాలు జరుగుతున్నా సహిస్తున్నా అని కాంగ్రెస్ మిత్రపక్ష సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.రాష్ట్రంలో మిగిలిన ఎమ్మెల్యేలకు ఇచ్చే గౌరవం నాకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్ వాళ్ళను లోపలికి రానిచ్చి,తమ అభ్యర్థులను లోపలికి రానివ్వలేదన్నారు.పోలీసులు కాంగ్రెస్ వైపు ఏకపక్షంగా పని చేస్తున్నారన్నారు. ప్రశ్నిస్తే తనను అరెస్ట్ చేస్తారా?జైల్లో పెడతారా?పెట్టండి నాకేం కొత్త కాదంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## వెంకటాపూర్ లో రోడ్డు పక్కన పిచ్చి మొక్కల తొలగింపు



**మందమర్రి,ఫిబ్రవరి 12(సూర్యరేఖ) :** మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సెగ్గం వెంకటేష్ ప్రధాన రోడ్డుకు ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను జెసిబి ఏర్పాటు చేసి తొలగించారు. గ్రామంలో రోడ్డుకు ఇరువైపుల ఏపుగా పెరిగి వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న పిచ్చి మొక్కల తొలగింపు పనులను గ్రామ సర్పంచ్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామం నుంచి ఆర్కే 5 కు వెళ్లే ప్రధాన రోడ్డుకు ఇరువైపులా మూలమలుపుల వద్ద ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కల వలన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ప్రజలు తన దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి పిచ్చి మొక్కలు తొలగింపు కార్యక్రమం చేపట్టానని తెలిపారు.గ్రామంలోని పలు వీధుల్లో డ్రైనేజీలో పూడిక పేరుకు పోయి దుర్గంధం వెదజల్లుతుందని దీని మూలంగా గ్రామస్థులు అనారోగ్యం పాలవుతున్నారని, గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పూడిక తీత పనులను చేపట్టినట్లు వివరించారు.పారిశుద్ధ్య పనులు,వీధి దీపాలు ఏర్పాటు,త్రాగునీరు వీధులను శుభ్రంగా ఉంచడం తదితర విషయాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తానని సర్పంచ్ అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**వ్యవసాయ రైతు వ్యతిరేక విధానాలు నశించాలి..**
**దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం..**
**సిఐటియు మండల కన్వీనర్ సువర్ణ,విజయలక్ష్మి**

**శివంపేట,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నశించాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని రైతాంగ సమస్యను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం శివ్వంపేట మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో రామాలయం దేవాలయం నుండి ర్యాలీ నిర్వహించి తూప్రా నర్సాపూర్ ప్రధాన రహదారిపై దాదాపు గంటకు పైగా ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కార్మికులు పోరాడి సాధించుకున్న 29చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వరంగ సంస్థలను కాపాడాలని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని వి.భ.జీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన విత్తన విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికులు అంగన్వాడీ వర్కర్స్,వివోఏ,ఆశ వర్కర్స్ మధ్యాహ్నం భోజనం, ఆర్పీలు,హాస్పిటల్ వర్కర్స్ భవన నిర్మాణ,హమలి కార్మికుల మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారికి కనీస వేతనం 26000 నిర్ణయించాలని ఆశలకు ఫిక్స్ వేతనం నిర్ణయించి వేతనాలు ఇవ్వాలని,వివోఏ ఆర్పిలకు సెర్ప్ ద్వారా కనీస వేతనం నిర్ణయించి ఇవ్వాలని అన్నారు, గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని భావన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పరిరక్షించాలని,పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని,పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా




సౌకర్యం ప్రతి కార్మికుడికి కల్పించాలని కార్మిక హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్క కార్మికులు పోరాటంలో పాల్గొనాలని పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఉదయం నుండే శివ్వంపేట మండలంలో ఉన్న పలు పరిశ్రమలను బందు చేయించడం జరిగిందని వారు అన్నారు.ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్,ఆశ వర్కర్ల యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు,గోపమ్మ,రేణుక. మధ్యాహ్న భోజనం యూనియన్ నాయకురాలు దుర్గమ్మ,మిషన్ భగీరథ రంగశీనాయకులు స్వామి, వెంకటేష్ ప్రభాకర్ కుమార్ మాధవి నిర్మల, బాలకృష్ణ,నర్సింలు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు శాపంగా మారిన నాలుగు లేబర్ కోడ్లు

**కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి..**
**కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలి..**
**రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**

**రాజేంద్రనగర,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** ప్రధాని మోడీ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికులకు శాపంగా మారాయని రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ అరాంఘర్ చౌరస్తాలో ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ. భారతదేశంలో ఉత్పత్తి చేసుకోండి, లాభాలు పొందండి,మన దేశ పెట్టుబడుదారులకు అప్పనంగా ఈ కోడ్ లు అమలయ్యే విధంగా తీసుకురావడం జరిగిందన్నారు.కీలకమైన సేవారంగం ఎగుమతులు సైతం 2024 కంటే 2022 డిసెంబర్ నాటికి దిగజారాయని తెలిపారు.దాని ఫలితమే ఐటీ సెక్టార్ కార్మికులను తొలగింపు జరుగుతుందన్నారు.ఈ సంక్షోభ దశలో తమ లాభాలు తగ్గిపోకుండా ఉండాలంటే కార్మికులపై దాడులు చేయడమే పెట్టుబడిదారుల ముందున్న ఏకైక మార్గమన్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ తీసుకురావడం జరిగిందన్నారు. దేశంలోని మోడీ సర్కార్ పెంచిన వర్గ దాడిలో కోడ్స్ కీలకమైనవి ఉపాధి హామీ చట్టాన్ని ధ్వంసం చేసిందన్నారు. మూడు రైతుల నల్ల చట్టాన్ని దొడ్డిదారిలో మళ్లీ తెచ్చే పనిలో






నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు.విత్తన చట్టం దానిలో ఒకటి కష్టజీవులందరిపై కసిగా దాడి సాగుతుందన్నారు. మన దేశంలో కార్మిక వర్గం సంఘటితమవడం మొదలుపెట్టి దాదాపు 150 ఏండ్లు అయ్యిందని,ఏ చట్టాలు లేకముందే కార్మికులు సంఘటితమయ్యారన్నారు.ప్రాణ త్యాగాలను అర్పించి పోరాడి సాధించుకున్న చట్టాలు అని అన్నారు.స్వాతంత్ర్యనంతరమే ఫ్యాక్టరీ చట్టం (1948)ద్వారా ఎనిమిది గంటల పని అమలులోకి వచ్చిందని,దేశ కార్మిక వర్గం చేసిన నిరంతర పోరాటాల ఫలాలు మన దేశ కార్మిక చట్టాలు ఉన్నాయన్నారు.స్వతంత్ర భారతావనిలో వచ్చిన కార్మిక చట్టాలన్నీ ఆ పోరాట ఫలితాలే ప్రభుత్వాల బిక్ష కాదని మండిపడ్డారు. మోడీ గుజరాత్ నుండి ఢిల్లీకి దిగుమతి చేసుకొని ప్రధాని పీఠంపై ప్రతిష్ఠుతుడైనాడని వివరించారు. ఆ కారణజన్ముడు కొద్దిమందికి అమృతభాండం చిలుకరిస్తూనే కోట్లాదిమంది కష్టజీవులకు డ్రీప్ ఇరిగేషన్ (తుంపర సేద్యం) ద్వారా విషాన్ని విరజిముతున్నాడన్నారు.ఆ విషాన్ని మింగి చావడం కంటే తిరగబడడమే మన ముందున్న కర్తవ్యమన్నారు.లేబర్ కోడ్స్ ప్రధాన ఉద్దేశం దేశంలో కార్మిక ఉద్యమాన్ని దెబ్బతీయడం ద్వారా పెట్టుబడికి దాని దోపిడీకి అటంకాలు లేకుండా చేయడం సులభతర వ్యాపారం పేరిట కార్మిక జన సమూహాన్ని కట్టు బానిసలుగా మార్చుకోవాలని మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అని అన్నారు.రాష్ట్రంలోనే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు.పర్మినెంట్ చేసేవరకు కనీస వేతనం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.26 వేలు అమలు చేయాలని అన్నారు.అన్ని రంగాల్లో పనిచేసే కార్మికుల సమస్యల మీద ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చందు జగన్ శంకర్ విక్రమ్ రాజు ఈశ్వర్ ప్రకాష్ సురేష్ వెంకటేష్ శేఖర్ బాబు చంద్రమోహన్ గోపాల్ చాణక్య మహేందర్,ఈ సాయిలు,ఏ రాజు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 12 జ్యోతిర్లింగాలు కలిగిన రాయికల్ శివాలయం





**రాయికల్ ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు సదుల సంతోష్ సువర్ణ నిర్మించిన 12జ్యోతిర్లింగాలు..**

**రాయికల్,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ శివాలయంలో జ్యోతిర్లింగాల ప్రతిష్ట జరిగింది.రాయికల్ ప్రముఖ వైద్యుడు సదుల సంతోష్ సువర్ణ నిర్మించిన 12 జ్యోతిర్లింగాలను రాయికల్ ఎస్సై సిహెచ్ సుధీర్ రావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జున,మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి,రాయికల్ గిర్ధవార్లు దాసరి పద్మయ్య, బుద్ధి దేవదాసులు,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.శివుని గురించి ఎంత చెప్పినా తక్కన కానీ శివ పురాణం ప్రకారం శివరాత్రి రోజున ఇంటిలోని శివలింగంపై బిల్వపత్రం పెట్టి ఓం నమఃశివాయ అంటు నీళ్లతో అభిషేకం చేస్తే కరుణించి అనుగ్రహిస్తాడని చెప్పబడింది.ఇక గుడిలో ప్రతిష్టించిన శివలింగనికి నీళ్లతో అభిషేకిస్తే మరెంతో పుణ్యం,అదే జ్యోతిర్ లింగానికి నీళ్లతో అభిషేకం చేస్తే జన్మ జన్మల పాపం నశించి అంతులేని పుణ్యం లభిస్తుంది.మరి శివరాత్రి ఒక్క రోజునే ద్వాదశ (12) జ్యోతిర్ లింగాలను దర్శించి అభిషేకం చేస్తే వంశం మొత్తం తరిస్తుంది.మోక్షం లభిస్తుంది.కానీ ఒక్కరోజులో ద్వాదశ (12)జ్యోతిర్ లింగాలను దర్శించడం మానవమాత్రులకు సాధ్యం కాదు. కానీ మన శివాలయంలో సాధ్యమే ఈ మహాశివరాత్రి పురస్కరించుకొని మన శివాలయం అయ్యప్ప గుడి దగ్గర,రాయికల్ లో ఎక్కడ లేని విధంగా,ఎక్కడ చూడని విధంగా,మన భారత దేశంలోని 12 జ్యోతిర్లింగాలను ఒక్క రోజులోనే దర్శించుకొని స్వయంగా మీరు మీ చేతులతో ద్వాదశ (12) జ్యోతిర్ లింగాలను జలముతో అభిషేకం చేసే అద్భుతమైన అవకాశాన్ని ఒక శివ భక్తుని మన శివసేవకుని ద్వారా మీకు మన శివాలయంలో కల్పించబడింది.

## ఫీజుల కోసం హాల్ టికెట్లు ఇవ్వకపోవడం బాధకరం..

**టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** ఇంటర్మీడియట్ పరీక్షలు సమీపిస్తున్న ఈ కీలక సమయంలో కొన్ని ప్రైవేట్ కళాశాలలు ఫీజులు పూర్తిగా చెల్లించలేదనే కారణంతో విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధించడం అత్యంత బాధాకరమని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ అన్నారు.విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడం ఎట్టి పరిస్థితుల్లోనూ సమాజం అంగీకరించద న్నారు.నిన్న కూడా ఇదే విషయంపై టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ ప్రెస్ నోట్ విడుదల చేసి కళాశాల యాజమాన్యాలకు హెచ్చరిక జారీ చేశారు.ఇప్పటికే ఇంటర్మీడియట్ బోర్డు స్పష్టంగా పరీక్షల సమయంలో ఫీజుల పేరుతో విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేయొద్దని,హాల్ టికెట్లు నిలిపివేయకూడదని సూచనలు ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందేనని వివరించారు.పరీక్షల సమయం అనేది విద్యార్థుల జీవితంలో అత్యంత ముఖ్యమైన దశ అని అన్నారు.ఈ సమయంలో కళాశాలలు ఫీజుల పేరుతో ఒత్తిడి చేయడం వల్ల విద్యార్థుల చదువుపై ఏకాగ్రత దెబ్బతింటుందన్నారు.మానసిక ఆందోళన పెరుగుతుందన్నారు. తల్లిదండ్రులపై కూడా అనవసర భారం పెరుగుతుందన్నారు.విద్య అనేది సేవా భావంతో ఉండాలి కానీ వ్యాపార ధోరణితో విద్యార్థులను ఇబ్బంది పెట్టే విధానాన్ని సమాజం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.అందువల్ల అన్ని కళాశాలలు వెంటనే విద్యాశాఖ, ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలు పాటిస్తూ విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేయాలన్నారు.పరీక్షల సమయంలో ఫీజుల పేరుతో వేధింపులు ఆపి,ప్రశాంతమైన పరీక్షా వాతావరణం కల్పించాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. లేకపోతే విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ తరఫున పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టి,సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేస్తామని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ స్పష్టం చేశారు.

## జగిత్యాల కాంగ్రెస్ మాజి మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ తన అనుచరులతో వేణు మాధవ్ పై దాడి..



**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి12 (సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా పట్టణ కేంద్రం 40 వార్డ్ నాయీ బ్రాహ్మణ మంగలి సోదరుడు గంగిపెల్లి సరిత వేణుమాధవ్ ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధికార పొగరుతో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తన అనుచరులతో దాడి చేయించడం చాలా దౌర్జన్యం..అధికారం మదంతో నువ్వు ఒక్క మా నాయి బ్రాహ్మణ సోదరుని పైన కాకుండా జగిత్యాల నాయి బ్రాహ్మణ సోదరులందరి మీద చేయి వేసినట్టే తప్పకుండా దీనికి తగిన బుద్ధి చెప్తాం.. నువ్వు గుండాయిజం దౌర్జన్యం చేస్తే చూస్తూ ఊరుకోవడానికి నాయి బ్రాహ్మణుల ఏం చేతవానికి వాళ్లం కాదు నాయి బ్రాహ్మణ కులస్తులందరం నీకు తగిన బుద్ధి చెప్తాం..కలెక్టరేట్ ముందు నాయి బ్రాహ్మణులు అందరం జగిత్యాల జిల్లా నాయి బ్రాహ్మణ సంఘాలు అందరం ఏకమై జగిత్యాల కలెక్టరేట్ ముట్టడి చేస్తాం నువ్వు దాడి చేసిన గంగిపల్లి వేణుమాధవ్ అయినా నాయీబ్రాహ్మణ సోదరుడుకి బహిరంగ క్షమాపణ చెప్పేదాకా నిన్ను విడిచి పెట్టేది లేదు.నాయీ బ్రాహ్మణ ఐక్యత జగిత్యాల జిల్లా సంఘాలు కోరాయి.

## ప్రభుత్వ పాఠశాలకు గోడ గడియారాల వితరణ



**మందమర్రి,ఫిబ్రవరి 12(సూర్యరేఖ) :** మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో వార్డు సభ్యులు వేల్పుల మహేశ్వరి-సాగర్ లు గోడ గడియారాలను (వాల్ క్లాక్) అందజేశారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 5 తరగతి గదులకు గాను 5 గోడ గడియారాలను పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సెగ్గం వెంకటేష్ మాట్లాడుతూ..ఇటీవల నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో వార్డు సభ్యులు వేపుల మహేశ్వరి-సాగర్ లు పాఠశాలకు పాఠశాలకు గోడ గడియారాలను ఇస్తామని మాట ఇచ్చి,ఇచ్చిన మాటకు కట్టుబడి నెరవేర్చడం అభినందనీయమని,గోడ గడియారాలను అందించిన వార్డ్ సభ్యులు మహేశ్వరి సాగర్ దంపతులను ఆయన అభినందించారు.గోడ గడియారాలు తరగతి ప్రారంభం,మధ్యవిరామం,ముగింపు సమయాలను స్పష్టంగా తెలియజేస్తాయని అన్నారు.ఉపాధ్యాయులు,విద్యార్థులకు సమయాన్ని మెలకువలు పట్టించి,పాఠ్యాంశాన్ని సమర్థవంతంగా పూర్తి చేయడానికి అవకాశం కల్పిస్తాయని,అలాగే పాఠశాల వాతావరణంలో ఏకకాలీకరణను పెంచి,అందరూ ఒకే సమయాన్ని అనుసరించే అలవాటు చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరినాథ్,ఉపాధ్యాయులు గణేష్ కుమార్,కిరణ్,రాణి,వార్డ్ సభ్యులు నగేష్,గ్రామస్థులు సిద్ధం వెంకట స్వామి,సలేంద్ర శ్రీనివాస్,జుంబిడి రాజయ్య,సుద్దుల సత్తయ్య,సల్లూరి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం




**జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు వేము రాంబాబు**

**ఖమ్మం,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కల్లూరులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పలు కార్మిక సంఘాలు సభలు,సమావేశాలు ప్రదర్శనలు ర్యాలీలు నిర్వహించారు.నాలుగు కార్మిక కోడులు అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు గురువారం పోరుబాట పట్టారు.పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసేందుకు వ్యవసాయ రంగానికి హాని కలిగించేందుకు తీసుకొచ్చే విధానాలను చట్టాలను ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ వాటి రద్దుకు సర్కారుపై ఒత్తిడి తెచ్చేందుకు దేశవ్యాప్త సమ్మె జరిగింది.ఏకపక్ష నిర్ణయాలతో సర్కారు దూకుడుని అడ్డుకుంటామని వేము రాంబాబు అన్నారు.పలు రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి ప్రతి నెల 26,000 వేతనాలు అందించాలని ఐకెపి వివో ఏలు, పంచాయతీ కార్మికులు మధ్యాహ్న భోజనం కార్మికులు పాఠశాల స్వీపర్లు,ఆసుపత్రి కార్మికులు, ఈ కార్యక్రమంలో మండల ఏఐటియుసి నాయకులు దామాల దయాకర్ రావు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రాజశేఖర్ కార్యదర్శి మల్లేష్ వివో ఏల సంఘం నాయకులు కృష్ణవేణి మధ్యాహ్న భోజన సంఘ నాయకులు వెంకటలక్ష్మి ఆసుపత్రి కార్మికులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు వెలుగుగుట్ట ఆలయం ముస్తాబు

**ఈవో పెద్దిగారి శ్రీకాంత్**




**ఉప్పల్,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** ఉప్పల్లోని ప్రసిద్ధ శ్రీవెలుగుగుట్ట శ్రీదుర్గా మల్లికార్జునస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు సర్వంగా సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.ఆలయ కార్యనిర్వహణ అధికారి పెద్దిగారి శ్రీకాంత్ ఆలయ అర్చకులు కొందూరు రమేష్ శర్మ కోమాలపల్లి పణిశర్మ,తదితరుల ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకులకు రంగు రంగు విద్యుత్ దీపాలతో అలంకరించారు.మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈనెల14వ తేది నుంచి 16 వరకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని ఈవో శ్రీకాంత్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మహాశివరాత్రి ఉత్సవాలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిలను కలిసి స్వయంగా ఉత్సవాలకు ఆహ్వాన పత్రాన్ని అందజేసి ఆహ్వానించారు.అలాగే ఉత్సవాలకు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆహ్వానిస్తూ ఉప్పల్ సీఐ కే భాస్కర్, డిప్యూటీ కమిషనర్ రాజులకు ఆహ్వాన పత్రాలు అందజేశారు. సానిటేషన్ ఇతరత్రా అంశాలు ఏర్పాట్లు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. మహాశివరాత్రికి దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పెద్దిగారి శ్రీకాంత్ వెల్లడించారు.

# జిల్లా స్థాయి సిఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం

**జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంతరెడ్డి**




**మంచిర్యాల,ఫిబ్రవరి12(సూర్యరేఖ)**సిఎంకప్-2025లో భాగంగా జిల్లాస్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధిశాఖ ఉపసంచాలకులు చాత రాజుల దుర్గాప్రసాద్ అధికారులు, క్రీడాకారులతో కలిసి పోటీలను ప్రారంభించారు.ఈ జిల్లా యువజన క్రీడా సేవల అధికారి మాట్లాడుతూ... గ్రామీణ స్థాయి నుండి యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికి తీసేందుకు ప్రభుత్వం సిఎంకప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామీణ మండల నియోజకవర్గస్థాయి స్థాయి పోటీలను పూర్తిచేసుకుని జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని,ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఈ పోటీలకు జిల్లాలోని మంచిర్యాల చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల నుండి దాదాపు 400 మంది క్రీడాకారులు హాజరయ్యారని క్యారమ్స్ చెస్,పికిల్ బాల్ బ్యాడ్మింటన్,అథ్లెటిక్స్ యోగా టైక్వాండో, సెపక్ తక్రా,ఇతర క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జైపూర్ మండల విద్యాధికారి శ్రీనివాస్ డిసిబిఈ ఇంచార్జ్ మహేశ్వర్ రెడ్డి మంచిర్యాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి రమేశ్, జిల్లా ఎస్జిఎఫ్ కార్యదర్శి ఎండి.యాకూబ్,ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ రాజేష్,వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు రేణి రాజయ్య, కె.రామ్మోహన్ రావు,సూర సుదర్శన్ సిరంగి గోపాల్, బండి రవి,గాజుల శ్రీనివాస్,బెల్లం శ్రీనివాస్,జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఆర్.శ్రీనివాస్ రెడ్డి,విఠల్,సంతోష్, విజయ్ నందం శ్రీనివాస్, కె.జ్యోతి,సాగర్,రోజి వరకుమారి ఎ.వరలక్ష్మి, గుమాస వరలక్ష్మి,దాసరి మల్లేష్ సాగర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కౌంటింగ్ కు భారీ బందోబస్తు




**బెల్లంపల్లి ఎసిపి రవికుమార్**

**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి12,(సూర్యరేఖ)** పుర పోలింగ్ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ అన్నారు. క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం సింగరేణి ఆర్కె సిఓఎ క్లబ్ లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్ ను గురువారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా బందోబస్తుపై పోలీసులకు తగు సలహాలు సూచనలు చేశారు.కౌంటింగ్ జరుగుతున్న సమయంలో కౌన్సిలర్ అభ్యర్థులు సహకరించాలని కోరారు.ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆయన వెంట రామగుండం ఎఆర్ ఎసిపి ప్రతాప్,మందమర్రి సీఐ పర్స రమేష్,పట్టణ ఎస్సై శ్రీధర్ తో పాటు,సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీగురు పీఠంలో ప్రత్యేక పూజలు...



**శివ్వంపేట,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** గురువులకు ఒక ప్రత్యేక పీఠం స్థాపించాలనే ఉద్దేశ్యంతోనే శివంపేట మండలంలోని గూడూరు గ్రామంలో శ్రీగురుపీఠం స్థాపించడం జరిగిందని,శ్రీగురుపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ అన్నారు. అనతికాలంలోనే నిర్మితమైన గూడూరు శ్రీగురుపీఠంలో గురువారం సందర్భంగా షిరిడి సాయిబాబా అభిషేకం,విష్ణు సహస్రనామంతో అభిషేకం అష్టోత్తర అర్చనలను శ్రీగురుపీఠం ప్రధాన అర్చకులు శక్తితివారి ఆశిష్ తివారి ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగినది. షోడోపచార పూజా ప్రారంభంలో ట్రస్ట్ మెంబర్లతో సహా దాతల పేర్లపైన గోత్ర నామాలతో సంకల్పం చేసి, పూజలు నిర్వహించడం జరిగినది.శ్రీదత్తాత్రేయ మహాస్వామి పంచాయతీ గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో కూడా ట్రస్ట్ సభ్యులు, దాతల పేర్లపైన తమ తమ గోత్రనామాలను సంకల్పం చేసి షోడోపచార పూజలు ఆచరించి కన్నుల పండగగా హారతి సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సమిష్టిగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.అనంతరం శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ...ప్రతిరోజు మధ్యాహ్నం12 గంటలకు శ్రీషిరిడి సాయి బాబా మధ్యాహ్న హారతి నిర్వహించడం జరుగుతుందని సాయంత్రం6 గంటలకు దూప్ హారతి రాత్రి 8:30లకు తేజ్ హారతి నిర్వహించడం జరుగుతుందని భక్తులందరూ స్వామివారి కరుణాకటాక్షలను అందుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వ రాజ్యలక్ష్మిశ్రీనివాస్ గౌడ్,ట్రస్టు సభ్యులు రాజ్యం బిక్షపతి యాదవ్, హనుమంత్ గుప్త,యాదగిరియాదవ్ స్వామివారి సేవకులు బల్కంపేట భాస్కర్,కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ సంగీతకు ఘన సన్మానం..




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** ఐదేళ్లపాటు కార్పొరేటర్ గా దిగ్విజయంగా పదవీ కాలంపూర్తి చేసుకున్న అత్తాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ సంగీతను బిజెపి నాయకులు,కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.ఐదేళ్లపాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన కార్పొరేటర్ సంగీత మహిళగా ప్రజల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారని పలువురు ప్రశంసించారు.ఐదేళ్ల పదవీకాలంలో తన బాధ్యతలను నిర్వర్తించడంలో సహకరించిన అధికారులు బిజెపి నాయకులు,కార్యకర్తలు మీడియా ప్రతినిధులు,స్థానిక ప్రజలకు సంగీత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జగిత్యాల జిల్లా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ఎస్.కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల లో సర్వం సిద్ధం..

**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి12 (సూర్యరేఖ)** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి జగిత్యాల జిల్లాలోని 5మున్సిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియ కేంద్రాన్ని ఎస్.కె.ఎన్.ఆర్ డిగ్రి కళాశాలలో ఏర్పాటు చేయగా ఈ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారుకౌంటింగ్ ఏర్పాట్లను,భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.కౌంటింగ్ టేబుళ్ల అమరికపై అధికారులతో చర్చించారు.సిబ్బందికి కేటాయించిన బాధ్యతలపై మార్గదర్శకాలు ఇచ్చారు. ఎన్నికల నియమావళి కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.అభ్యర్థుల ఏజెంట్లకు తగిన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు.ఈవీఎంల భద్రతా ప్రమాణాలను అధికారులు తనిఖీ చేశారు.మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక గదిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.అత్యవసర సేవలకు ప్రత్యేక ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.కౌంటింగ్ రోజున సిబ్బంది సమయానికి హాజరుకావాలని సూచించారు.ఫలితాల ప్రకటనలో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాస్వామ్య ప్రక్రియను గౌరవించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు.ఎన్నికలు శాంతియుతంగా,నిష్పాక్షికంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్,స్పెషల్ ఆఫీసర్లు,నోడల్ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,పోలీసు అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం







**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**
**బీఆర్ఎస్ నేత గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు,పండ్లు పెన్నులు పంపిణీ..**

**ఉప్పల్,ఫిబ్రవరి12 (సూర్యరేఖ)**ఉప్పల్,చిలుకానగర్ డివిజన్లలో దివంగత ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు,పండ్లు,పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...మాజీ ఎమ్మెల్యే తన సోదరుడు బండారి రాజిరెడ్డి,ఉప్పల్ ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని పేర్కొన్నారు.ఉప్పల్ మున్సిపల్ చైర్మన్‌గా,ఉప్పల్ తొలి ఎమ్మెల్యేగా,తిరుమల తిరుపతి బోర్డు సభ్యుడిగా సేవలందించిన రాజిరెడ్డి ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకుడని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఆయన ప్రజల మధ్యలో లేకపోయినా ఉప్పల్ ప్రజలు ప్రతిరోజు గుర్తు చేసుకుంటారని అన్నారు.ఆయన ఎమ్మెల్యేగా కొనసాగిన సమయంలో ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేశారని,పార్టీలకతీతంగా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగరని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అందరూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీఆర్ఎస్ నాయకులు,చిలుకానగర్ బీఆర్ఎస్ నేతలు పల్లె నర్సింగ్ రావు,ఇరెల్లి రవీందర్ రెడ్డి తిరుమలేష్, కొంపెల్లి రాజ్ కుమార్ రాజు లతోపాటు వందలాదిమంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బండారి రాజిరెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.

## మూడు రౌండ్లలో నారాయణపేట మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు..

**రెండు కౌంటింగ్ హాళ్లలో ఏర్పాటు**

**నారాయణపేట(ధన్వాడ),ఫిబ్రవరి12(సూర్యరేఖ)** తెలంగాణ మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. పోలింగ్ ఫలితాలు శుక్రవారం 13వ తేదీ ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ కోసం ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది.మున్సిపాలిటీ పరిధిలోని 24వార్డులను మూడు రౌండ్లలో కౌంటింగ్ నిర్వహించుటకు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకుగాను రెండు కౌంటింగ్ హాల్ లను ఏర్పాటు చేసి ఒక్కొక్క కౌంటింగ్ హాల్లో నాలుగు టేబుల్ ల చొప్పున రెండు హాళ్లు కలిపి ఎనిమిది టేబుల్ లను ఏర్పాటు చేయడం జరిగింది. . ఒక్కొక్క రౌండ్ లో రెండు కౌంటింగ్ హాల్లో ఎనిమిది వార్డుల లెక్కింపు పూర్తి చేయడం జరుగుతుంది.ఆ విధంగా రెండవ రౌండ్లో 8వార్డులు మూడవ రౌండ్ లో 8వాళ్లు మొత్తం మూడు రౌండ్లలో 24 వార్డులకు సంబంధించిన ఓట్ల లెక్కింపు పూర్తవుతుంది.రౌండ్ల వారిగా ఈ క్రింద తెలిపిన విధంగా కౌంటింగ్ ఏర్పాట్లు చేయడం జరిగింది.మొదటి రౌండులో వార్డ్ నెంబర్ 1, 4,7,10,13,16,19,22

రెండవ రౌండులో..

వార్డు నెంబరు 2,5,8,11,14,17,20,23

మూడవ రౌండులో..

వార్డు నెంబరు 3,6,9,12,15,18,21, 24.

పైన తెలిపిన విధంగా మూడు రౌండ్లలో 24 వార్డులను లెక్కింపు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.అదేవిధంగా పోలింగ్ కేంద్రాలకి కౌంటింగ్ ఏజెంట్లు,అభ్యర్థులు ఏజెంట్లు రావడానికి అర్హత కలదు.కౌంటింగ్ కేంద్రాలకి రిటర్నింగ్ ఆఫీసర్ ద్వారా పొందిన ఐడి కార్డులు తప్పనిసరిగా తీసుకొని రాగలరు అదేవిధంగా కౌంటింగ్ కేంద్రంలోకి వాటర్ బాటిల్ గాని,కూల్ డ్రింక్ బాటిల్స్ గాని, తినుబండారాలు,ఇంకు పెన్నులు ఏవి ఎంట్రీ ఉండదు.అదే విధంగా సెల్ ఫోన్లు కూడా లోపలికి ఎంట్రీ ఉండదు.కాబట్టి ఇట్టి విషయాన్ని గమనించి కౌంటింగ్ కేంద్రానికి వచ్చే కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటించాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య ఈ సందర్భంగా తెలియజేశారు.

# విద్యార్థుల ఇబ్బందిని గుర్తించి ఉపాధ్యాయులు ఏర్పాటు చేయండి

**విద్యార్థులతో సమస్యలు అడిగి తెలుసుకున్న మొగులయ్య**




**ధన్వాడ ఫిబ్రవరి12(సూర్యరేఖ)** ధన్వాడ మండలం చర్లపల్లి పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్య తీవ్రంగా ఉందని వార్డు సభ్యులు మొగులయ్య ఆందోళన వ్యక్తం చేశారు గురువారం పాఠశాలకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో150మంది విద్యార్థులకు గాను ఒకరే టీచర్ ఉన్నారని,దీనివల్ల విద్యార్థులకు చదువులు కొనసాగడం లేదని మొగులయ్య ఆరోపించారు.ఈ విషయంపై మండల విద్యాధికారి దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోకపోవడంతో ఆయన వాపోయారు. తక్షణమే చర్లపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు గురువారం ఒక్క టీచర్ మాత్రమే పాఠశాలకు హాజరైందన్నారు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# యువ రైతు నంది రవీందర్ వినూత్న ప్రయోగం

**రసాయనాలకు బదులు బియ్యం..వరి పొలంలో వినూత్న విధానం**

**సహజ పద్ధతితో పురుగు నివారణ..ఓదెల రైతు ఆదర్శం**



**చెన్నూర్,ఫిబ్రవరి12(సూర్యరేఖ)**ఓదెల మండలంలోని ఒక యువ రైతు నంది రవీందర్ తన వరి పంటలో పురుగుల సమస్యను తగ్గించేందుకు వినూత్నంగా బియ్యం చల్లే పద్ధతిని అమలు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. రసాయన మందులు ఎక్కువగా వాడకుండా సహజ పద్ధతుల్లోనే పురుగులను నియంత్రించాలని భావించిన రైతు,పొలంలో కొద్దిపాటి బియ్యం చల్లడం ద్వారా ప్రయోగం ప్రారంభించాడు. పొలంలో చల్లిన బియ్యానికి చీమలు,పక్షులు,చిన్న చిన్న కలుపు మొక్కలు కప్పలు వంటి సహజ శత్రువులు ఆకర్షితమవడంతో అవి హానికర పురుగులను తిని సంఖ్య తగ్గిస్తున్నాయని రైతు చెబుతున్నాడు. ముఖ్యంగా ఆకు తినే పురుగులు తున్న పురుగుల ప్రభావం తగ్గినట్లు గమనించినట్లు తెలిపారు.ఈ పద్ధతి తక్కువ ఖర్చుతో ఉండటమే కాకుండా పర్యావరణానికి హాని కలగకుండా సహజ సమతౌల్యాన్ని కాపాడుతుందని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. అయితే పురుగుల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు అవసరమైతే వ్యవసాయ అధికారుల సలహాతోనే మందులు వాడాలని సూచిస్తున్నారు.రైతు చేసిన ఈ వినూత్న ప్రయోగం ఇతర రైతులకు కూడా ఆదర్శంగా నిలుస్తోంది.

## క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు..



**ధన్వాడ,ఫిబ్రవరి12(సూర్యరేఖ)**క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించి పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకురావాలని డివైస్ ఓ.వెంకటేష్ శెట్టి ఎంఈఓ గాయత్రి,లు అన్నారు.ధన్వాడ మండలం,కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాల ఆవరణలో గురువారం నారాయణపేట జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలను విజయవంతంగా నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో జిల్లా అధికారి వెంకటేష్ శెట్టి,తో పాటు ఎంఈఓ గాయత్రి పాఠశాల ప్రిన్సిపాల్ రాజారం సర్పంచ్ భీమయ్య,లు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.కొండాపూర్ లో నిర్వహించిన నెట్ బాల్,ఫుట్బాల్,సాఫ్ట్ బాల్,హ్యాండ్ బాల్ పోటీల్లో జిల్లాలోని 120మంది క్రీడాకారులు పాల్గొన్నాగా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు నిర్వాహకులు రామ్మోహన్ గౌడ్ తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులను అందజేశారు ఈనెల 20 నుంచి 23 వరకు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో ఈ క్రీడాకారులు పాల్గొననున్నట్లు రామ్ మోహన్ గౌడ్ తెలిపారు.మక్తల్,దామరగిద్ద, గుండుమల్,ధన్వాడ మండల కేంద్రం క్రీడాకారులు పాల్గొన్నారు.

## కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా

**జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సుంకర రామ్మోహన్ రావును ఘనంగా సన్మానించిన కాలనీ ప్రజలు...**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి12** కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షులుగా సుంకర రామ్మోహన్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ శ్రీ శివసాయికాలనీ ప్రజలు ఘనంగా సన్మానించి సత్కరించారు.తమ కాలనీ సభ్యులు సుంకర రామ్మోహన్ రావు సీఐటీ యూలో బుద్వేల్ యూనిట్ కార్మికునిగా చేరి అంచెలంచెలుగా ఎదిగారన్నారు.సీఐటీయూ రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శిగా,భవన నిర్మాణ కార్మికుల సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆయన పని చేశారని గుర్తు చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘంకు రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా పని చేసిన ఆయన కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు జాతీయ ఉపాధ్యక్షులుగా నియమితులు కావడం సంతోషకరమన్నారు.సుంకర రామ్మోహన్ రావును సన్మానించిన వారిలో కాలనీ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి పి. వినోద్ కుమార్ కోశాధికారి ఎస్.వెంకటేష్,సభ్యులు అప్పారెడ్డిగూడెం భీమయ్య ఎల్.శేషగిరిరావు, జి.యాదగిరి,ఠాకూర్ కిషన్ సింగ్,విశాల్ వైద్య, రాజులు పాల్గొన్నారు.

## చల్మెడలో గ్రామ సమైక్య వివోఏల సమావేశం..



**నిజాంపేట,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గురువారం వెలుగు గ్రామసమైక్య వివోఏల సమావేశ నిర్వహించారు.ఈ సందర్భంగా కిశోర బాలికలను సంఘాల్లో చేర్పించారు.అలాగే నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని గ్రామైక్య సంఘం మహిళలు వారిని శాలువాతో సన్మానించారు. గ్రామంలో గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ బొమ్మెన మల్లేశం, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అశోక్,సీసీ వెంకటరాజ్యం,వివో ఏలు రామలక్ష్మి,లలిత,భార్గవి, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడికి అండగా నిలిచిన తోటి స్నేహితులు..



**నిజాంపేట,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామానికి చెందిన రాజలింగం తల్లి రాజవ్వ అనారోగ్యంతో మృతి చెందారు.ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో రాజలింగం చిన్ననాటి స్నేహితులు స్పందించారు.అందరూ కలిసి రూ.10వేల నగదును సేకరించి ఆ కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.భవిష్యత్తులోనూ అండగా ఉంటామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు జిపి.స్వామి,చంద్రశేఖర్,లాజర్, మహేష్,బీరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్ర్రాన్ని సందర్శించిన గ్రామ సర్పంచ్..



**నిజాంపేట,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు అందుతున్నాయా లేదా అని సెంటర్ నిర్వాహలను అడిగి తెలుసుకున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గర్భిణీలకు,పసిపిల్లలకు పాలు, గుడ్లు,పప్పు దినుసులు పౌష్టికాహారాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.గర్భిణీ స్త్రీలు పసిపిల్లలు అంగన్వాడీ కేంద్రంలో లభించే వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి టాపర్ కు బంపర్ ఆఫర్







**నిజాంపేట,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** మండల కేంద్రంతో పాటు నస్కల్ గ్రామాలలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో మిషన్ టెన్త్ క్లాస్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో టెన్త్ పరీక్షలలో అత్యున్నత మార్కులతో మొదటి స్థానాన్ని పొందిన వారికి రూ.5 లక్షల నగదు బహుమతి, అలాగే రెండో స్థానాన్ని పొందిన వారికి రూ.3 లక్ష నగదు,జిల్లా టాపర్ కు రూ.2 లక్షల నగదు నియోజకవర్గ టాపర్ కు రూ.1లక్ష నగదు, మండల స్థాయి ప్రథమ స్థానానికి రూ.10 వేల నగదు అందజేస్తామని తెలిపారు.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు తలపెట్టిన ఈగొప్ప అవకాశాన్ని పేద మధ్య తరగతి విద్యార్థులు మంచిగా చదివి విజేతలుగా నిలవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మహేందర్ ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి వందన శిరీష,డెవలప్మెంట్ ఆఫీసర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరుస్తాం..

**ఏఎంసీ ఛైర్మన్ రాంపురం శివారెడ్డి**



**నారాయణపేట(ధన్వాడ), ఫిబ్రవరి12(సూర్యరేఖ)** నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి,మాజీ డీసీసీ అధ్యకులు కుంభం శివకుమార్ రెడ్డి కృషితో నారాయణపేట నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని ఏఎంసీ ఛైర్మన్ రాంపురం శివారెడ్డి తెలిపారు.నారాయణపేట మండలం అప్పక్పల్లి గ్రామంలో మౌలాలి షమీ బేగం నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవరెడ్డి మార్కెట్ డైరెక్టర్ శరణప్ప,పేరపళ్ళ శంకర్,ఆంజనేయులు అశోక్ రెడ్డి, మల్లారెడ్డి,కంకిరెడ్డి,పంచాయతీ కార్యదర్శిలతో కలిసి ప్రారంభించారు. మొదటి విడతలో కేటాయించిన ఇళ్లను మార్చి నెలలోగా పూర్తి చెయ్యాలని,ఏప్రిల్ నుండి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ ఉంటుందని తెలిపారు.

## బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా రామంతాపూర్ ఇంద్రనగర్‌లో పర్యటించిన రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్





**ఉప్పల్,ఫిబ్రవరి12(సూర్యరేఖ)**బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ రామంతాపూర్ ఇంద్రనగర్ ప్రాంతంలో గురువారం పర్యటించారు.ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఆయనకు వివరించారు.ముఖ్యంగా రోడ్ల దుస్థితి,అండర్‌గ్రౌండ్ మంచినీటి సమస్యలు విద్యుత్ స్తంభాల సమస్యలు వంటి అంశాలను ప్రజలు ప్రస్తావించారు. ఈ సమస్యలపై వెంటనే స్పందించిన మహమ్మద్ రఫీక్ సంబంధిత అధికారులతో మాట్లాడి,ఉప్పల్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం పీసీసీ ప్రతినిధి తోఫీక్ పుస సత్తయ్య, సత్యనారాయణ ఆదినారాయణ గౌడ్,జలీల్ పాషా, నామ రాజిరెడ్డి,గంగపుత్ర భాస్కర్,అంగల సందీప్, మొగిలి లింగం సామ్యూల్ రఘు స్వామి శ్రీనివాస్ గౌడ్ రామంతపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి గాయత్రి గౌడ్ అంబికా టాబ్బుసుమ్ బేగం సునీత, కేబుల్ అశోక్,పూస బాలరాజ్,పుస్పా మల్లికార్జున,రాజ్ కుమార్,మహేష్, వెంకట్ ఎండీ నయీమ్ సూర్య ఐకాన్,స్వామి, మధు సాయి,ఎండీ సిద్దక్ ముత్యాల రవి,తదితరులు పాల్గొన్నారు.

## బాల వివాహాల నిర్మూలనకు కృషి చేద్దాం

**జిల్లా న్యాయసేవాధికార సంస్థ లీగల్ వాలంటర్ రజిని**




**ధన్వాడ,ఫిబ్రవరి12 (సూర్యరేఖ)** వివాహాలు నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లీగల్ వాలంటీర్ రజని పేర్కొన్నారు.ధన్వాడ ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనంలో మహిళలకు బాలవిహాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 18 సంవత్సరాల కంటే తక్కువ ఉన్న ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని,పెళ్లిళ్లు చేసిన వారికి జరిగే నష్టాలను వివరించడం జరిగింది. గ్రామాలు,ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 100, 1098 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఫోన్ చేసి చెప్పడంలో మీ పేరు ఎక్కడ బయటికి రాకుండా ఉంచుతామని,అలాగే ఒక ఆడపిల్ల జీవితం నాశనం కాకుండా కాపాడినవారు అవుతామన్నారు.18 సంవత్సరాలు ఆడపిల్లకు, 21సంవత్సరాలు మగవాళ్లకు ఉండాలని చెప్పడం జరిగింది. అంతకంటే తక్కువ వయసులో పెళ్లి జరిగితే అది బాల్య వివాహం అవుతుందని వివరించడం జరిగింది.బాల్య వివాహం చేసుకుంటే బాలికకు తల్లి పుట్టబోయే పిల్లకు ఇద్దరికి ప్రమాదం జరుగుతుందని వివరించడం జరిగిందని ప్యార లీగల్ వాలంటీర్ రజని సూచించారు.

## వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లో దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి జయంతి వేడుకలు

**డాక్టర్ బివి.చారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ,విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ**



**ఉప్పల్,ఫిబ్రవరి12 (సూర్యరేఖ)** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి జన్మదిన వేడుకలు గురువారం వెంకటరెడ్డినగర్ డివిజన్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,హబ్సిగూడ మాజీ అధ్యక్షులు డాక్టర్ బివి.చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకట్ రెడ్డినగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.జహంగీర్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.వి.చారి మాట్లాడుతూ...ఉప్పల్ నియోజకవర్గం తొలి ఎమ్మెల్యే దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి చేసిన సేవలు ఉప్పల్ లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు.పార్టీలకతీతంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన చేసిన సేవలను అన్ని పార్టీల నాయకులు ఇప్పటికీ మర్చిపోలేరని గుర్తు చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎమ్మెల్యేగా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులుగా బండారి రాజిరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. పార్టీలకతీతంగా ఆయన జన్మదినం సందర్భంగా నివాళులు అర్పించడం అభినందనీయమన్నారు. ఆయన మనలో లేకపోయినా ఆయన చేసిన సేవలు నిరంతరం గుర్తుంటాయి అన్నారు.ఈ కార్యక్రమంలో అద్దంకి రావు నరేందర్ రాజు దూస గణేష్, మద్దూరి శ్రీనివాస్ టోపీ జహంగీర్ అబ్బు అక్బర్ మహిళా నాయకురాలు యాదమ్మ రేఖ ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర సెల్ ఫోన్ దొంగల ముఠ అరెస్ట్..



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి12(సూర్యరేఖ)**మెహదీపట్నం పోలీస్ స్టేషన్ సిబంది చాకచక్యంగా వ్యవహరించి అంతర్రాష్ట్ర సెల్ ఫోన్ దొంగల ముఠకు చెందిన నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని మెహదీపట్నం పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ మల్లేష్ తెలిపారు.వారి వద్ద నుంచి 21దొంగిలించిన సెల్ఫోన్ లు,రూ.1,000 నగదు స్వాధీనం చేసుకోగా,మొత్తం విలువ సుమారు రూ.6 లక్షలు ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు.ఈ అంతర్రాష్ట్ర సెల్ ఫోన్ దొంగల ముఠ ముఖ్యంగా రద్దీగా ఉండే ప్రాంతాలైన రైల్వే స్టేషన్లు,బస్ స్టేషన్లు వంటి రద్దీ ప్రాంతాల్లో సెల్ ఫోన్ల దొంగ తాణాలకు పాల్పడినట్టు ఇన్స్పెక్టర్ మల్లేష్ తెలిపారు.

## బీజేపీ అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య ఓటమి భయంతోనే..

**కాంగ్రెస్ కు ఎటువంటి సంభంధం లేదు..**
**కూరాకుల కృష్ణ**



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి12 (సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీని అప్రదిష్ట పాలు చెయ్యాలని బీజేపీ పని చేస్తుందని,మక్తల్లో బీజేపీ అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్యకు కాంగ్రెస్ పార్టీకి,మంత్రి వాకిటి శ్రీహరికి ఎలాంటి సంబంధం లేదని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు కూరాకుల కృష్ణ అన్నారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కూరాకుల కృష్ణ మాట్లాడుతూ బీజేపీ ఎన్నికల్లో చిత్తుగా ఓటమి పాలవుతామని,భయంతోనే కాంగ్రెస్ పార్టీకిపై,మంత్రి వాకిటి శ్రీహరిపై అభాండాలు మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహదేవప్పకు తాను ఎప్పుడు కాల్ చేయలేదని.. అవసరమైతే కాల్ డేటా పరిశీలించాలని మంత్రి పదే పదే చెబుతున్నడాని పేర్కొన్నారు. మహదేవప్ప పోస్ట్మార్టం నివేదిక తర్వాతే అసలు కారణాలు వెల్లడవుతాయని,మరోపక్క ఎన్నికల భయంతో ఆయన మృతి చెందినట్లు కుటుంబసభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారని గుర్తు చేశారు.ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకెళ్తుందని కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు కూరాకుల కృష్ణ అన్నారు.

## తాగునీటి సమస్యకు చెక్



**చెన్నూర్,ఫిబ్రవరి12(సూర్యరేఖ) :** భీమారం మండల కేంద్రంలోని ఆరెపల్లి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా సర్పంచ్ అకుదారి వీరయ్య ఆధ్వర్యంలో జిమ్మిడి వాడలో కొత్త భోర్ వేయించారు. గ్రామంలో కొంతకాలంగా తాగునీటి కొరత నెలకొనడంతో స్థానికులు సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా,వెంటనే స్పందించి భోర్ ఏర్పాటు చేయించారు.బోర్ ఏర్పాటు పూర్తికావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తానీ మల్లన్న,3వ వార్డు సభ్యురాలు గావిడి వనమాల,6వ వార్డు సభ్యురాలు లక్ష్మి,గ్రామస్తులు జిమ్మిడి శ్రీకాంత్,జిమ్మిడి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యంతో రాజీ

**పాఠశాల యాజమాన్యం గాయపడి విద్యార్థి వైద్య ఖర్చులు పెట్టుకోవడం జరుగుతుంది..**
**నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయున్ని విధుల నుంచి తొలగించడం జరిగింది..**




**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** జియగూడ డివిజన్ పరిధిలోని జోషిగల్లి ప్రాంతంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ బ్రాంచ్ లో ఓబాలుడిపై మరో బాలుడు దాడి చేసిన సంఘటన విషయమై విద్యాశాఖ డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వివరణ ఇచ్చారు.ఈ సందర్బంగా చరవాణిలో సంభాషిస్తూ. జియాగూడ దుర్గానగర్ కు చెందిన లక్ష్మికాంత్ చారి కుమారుడు ప్రణయ్ చారి జోషిగల్లి కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్ లో 5వ తరగతి చదువు తున్నాడని,మంగళవారం స్కూల్ కు వెళ్లిన ప్రణయ్ చారిపై తోటి విద్యార్థి దాడి చేసి తలపగల గొట్టగా ఆవిషయమై గాయపడిన విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగిందని విద్యార్థి ఆరోగ్యం కుదుటపడుతుందని విద్యార్థి తలకు జరిగిన గాయంకు అయ్యే వైద్య ఖర్చులన్నీ యాజమాన్యమే భరిస్తుందని విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యంతో రాజీపడ్డారని వివరణ ఇచ్చారు.పాఠశాలలో ఘటన జరిగిన సమయంలో ఉపాధ్యాయులు లేకపోవడం యాజమాన్యం నిర్లక్ష్యం పై ప్రశ్నించగా నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయున్ని తొలగించడం జరిగిందని తెలిపారు.పాఠశాలకు పర్మిషన్ ఇచాం,విద్యార్థులు కొట్టుకుంటే యాజమాన్య వైద్య ఖర్చులు భరిస్తారన్నా సామెతగా సమాధాన ఇచ్చారు.

# మాజీ సర్పంచ్ దర్శనాల రమేష్ జన్మదిన వేడుకలు

**రెడ్ క్రాస్ సొసైటీ ఆశ్రమంలో అన్నదానం**

**చెన్నూర్,ఫిబ్రవరి12(సూర్యరే)** భీమారం మండలం పోలంపల్లి మాజీ సర్పంచ్ దర్శనాల రమేష్ జన్మదినం సందర్భంగా ఆనంద నిలయం రెడ్ క్రాస్ సొసైటీ సీసీ కార్నర్‌లోని ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఏ.సునీల్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్,ల హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భీమారం మండల ప్రజల ముద్దుబిడ్డగా నిరుపేదల పాలిట పెన్నిధిగా నిలిచిన దర్శనాల రమేష్ ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడని కొనియాడారు.ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలోని పిల్లలు, వృద్ధులకు అన్నదానం చేసి,కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నట్లు






తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు చిల్లరపు సంతోష్ యాదవ్, బెల్లంపల్లి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కత్తర్ల సాగర్ యాదవ్,దాసరి చంద్రమౌళి,చెన్నూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మెండే మల్లేష్ యాదవ్,భీమారం మండల ఉపాధ్యక్షులు కేశవేణి సత్యనారాయణయాదవ్,కొమ్ము కుమార్ యాదవ్, ఆవుల నరేష్ యాదవ్,రాజేందర్ యాదవ్,రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ సదానందం తదితరులు పాల్గొని దర్శనాల రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# బెల్లంపల్లి,లో లేబర్ కోడ్ల దహనం కార్మిక సంఘాల నిరసన






**బెల్లంపల్లి,ఫిబ్రవరి12 (సూర్యరేఖ)** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బెల్లంపల్లి సింగరేణి సివిక్,సివిల్ విభాగాల కార్మికులు విధులు బహిష్కరించి అంబేద్కర్ చౌరస్తాలో నాలుగు లేబర్ కోడ్ పత్రాలను దహనం చేస్తూ నిరసన చేపట్టారు. కార్మిక హక్కులు,ఉద్యోగ భద్రతను హరించే లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు.పారిశ్రామిక రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించే విధానాలు కార్మికులు,రైతులకు నష్టాన్ని కలిగిస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు.కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎండి చాంద్ పాషా, తాళ్లపల్లి శ్రీనివాస్ చరణ్ టి.మణిరామ్ సింగ్, తిరుపతి బొల్లు మల్లయ్య,పుల్లూరి పోశం,శంకర్, రాజ్ కుమార్,అంబాల మహేందర్,ఎన్నం శంకర్, నీరటి రాజన్న,శ్యామ్ కృష్ణవేణి వెంకటి కొమురయ్య, శ్రీనివాస్ గణేష్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# నేటి కౌంటింగ్ ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధం

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల13వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో,బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో,క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ.క్లబ్ లో,లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 66మంది కౌంటింగ్ సూపర్వైజర్లు,132 మంది కౌంటింగ్ సహాయకులు, బెల్లంపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 19మంది కౌంటింగ్ సూపర్వైజర్లు,37మంది కౌంటింగ్ సహాయకులు చెన్నూరు మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 10మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 20మంది కౌంటింగ్ సహాయకులు క్యాతనపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి24 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు,48 మంది కౌంటింగ్ సహాయకులు లక్షెట్టిపేట మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 9మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18మంది కౌంటింగ్ సహాయకులను రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ బెల్లంపల్లి మున్సిపాలిటీకి సంబంధించి 34వార్డులకు గాను 17టేబుల్స్ ఏర్పాటు చేసి 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని,చెన్నూరు మున్సిపాలిటీకి సంబంధించి 18వార్డులకు గాను 9టేబుల్స్ ఏర్పాటు చేసి,2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి సంబంధించి 15 వార్డులకు గాను 8టేబుల్స్ ఏర్పాటు చేసి 2రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని,క్యాతనపల్లి మున్సిపాలిటీకి సంబంధించి 22వార్డులకు గాను22 టేబుల్స్ ఏర్పాటు చేసి రౌండ్ కి1వేయి ఓట్ల చొప్పున



2రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, మంచిర్యాల నగరపాలక సంస్థకు సంబంధించి 60 వార్డులకు గాను 60టేబుల్స్ ఏర్పాటు చేసి రౌండ్ కి1 వేయి ఓట్ల చొప్పున లెక్కించడం జరుగుతుందని తెలిపారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావును ఘనంగా సత్కరించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ఎస్ఎస్ ప్రభాకర్

**ఉప్పల్,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్‌లో గత 5సంవత్సరాలుగా ప్రజాసేవను ధ్యేయంగా తీసుకుని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావుని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ఎస్ఎస్ ప్రభాకర్ తన స్వగృహంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ... రామంతపూర్ డివిజన్ అభివృద్ధిలో శ్రీవాణి కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారంలో ఆమె చూపుతున్న అంకితభావం, పట్టుదల మరియు సేవా దృక్పథం ఆదర్శప్రాయమని అన్నారు.భవిష్యత్తులో ఆమె ఇంకా ఉన్నత స్థాయికి ఎదిగి మరింత విశాల స్థాయిలో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో ముత్తినేని జగదీష్,డివిజన్ అధ్యక్షులు సంతోష్ గుప్తా,రేపు నరసింహ,సంకురి కుమారస్వామి, నారాయణదాసు దయాకర్ రెడ్డి,వేముల తిరుపతయ్య,తమ్మాల రవి,తాళ్లమంగ అంబటి, భాగ్యలక్ష్మి,శైలేందర్, టి.ఆనంద్,తదితరులు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ర్యాలీలు,సభలు,సమావేశాలకు అనుమతి లేదు..

**కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**



**మంచిర్యాల,ఫిబ్రవరి12 (సూర్యరేఖ)** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పెద్దపల్లి సుల్తానా బాద్,మంథని మున్సిపాలిటీలు మరియు మంచిర్యాల జోన్‌లోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్,క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి,చెన్నూర్ లక్షెట్టిపేట మున్సిపాలిటీలలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించేందుకు కఠినమైన మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు.ఈ సందర్భంగా గోదావరిఖని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు,కౌంటింగ్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఓట్ల లెక్కింపు భద్రతలో భాగంగా కౌంటింగ్ కేంద్రాల లోపలి భాగం,బయటి ప్రాంగణం మరియు వెలుపలి ప్రధాన రహదారుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కౌంటింగ్ కేంద్రం చుట్టూ100 మీటర్ల పరిధిలో వెలుపలి రహదారుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి అనధికార వాహనాలు,వ్యక్తులకు అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులుగా చేరకుండా ఉండాలని సూచించారు.ప్రజలు రాజకీయ ప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డును భద్రతా సిబ్బందికి చూపించిన వారికే కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశం ఉంటుందని తెలిపారు. మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ పరికరాలు,లైటర్లు వంటి నిషేధిత వస్తువులను కౌంటింగ్ హాల్లులోకి తీసుకెళ్లేందుకు అనుమతి లేదన్నారు. ర్యాలీలు, సభలు,సమావేశాలకు అనుమతి లేదని, బాణాసంచా డీజేలను పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు.అధికారులు,పోలీసులు,ఏజెంట్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో డీసీపీలు 2,అడిషనల్ డీసీపీ 1, ఏసీపీలు7,సీఐలు 33,ఎస్ఐలు96,ఏఎస్ఐలు /హెడ్ కానిస్టేబుళ్లు149, కానిస్టేబుళ్లు 518, హోంగార్డులు 113,స్పెషల్ పార్టీ, ఆర్మ్డ్ సిబ్బంది 158 భద్రతా బలగాలను ఏర్పాటు చేశామని తెలిపారు.మొత్తం సుమారు 1075 మంది పోలీస్, భద్రతా సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.

## భాషా ఫ్రూట్ మార్కెట్‌లో అగ్నిప్రమాదం..

**బాధితులకు అండగా ఆకారపు అరుణ్ పటేల్**




**ఉప్పల్,ఫిబ్రవరి12 (సూర్యరేఖ)** వెంకట్ రెడీజీనగర్ డివిజన్ లోని శ్రీనివాసపురం కాలనీలోని భాషా ఫ్రూట్ మార్కెట్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ తక్షణమే స్పందించారు.ఘటనా స్థలాన్ని సందర్శించి, బాధితులకు భరోసా ఇవ్వడం జరిగింది.వెంటనే సంబంధిత అధికారులను ఘటనా స్థలానికి రప్పించి,ప్రమాదానికి గల కారణాలపై చర్చించారు. అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం తరపున తగిన ఆర్థిక సహాయం అందేలా చూడాలని అధికారులను కోరారు.భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఫైర్ డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ మరియు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ డిఈ. అధికారులకు వినతి పత్రాలను అందజేశారు.

## పుట్టినరోజు వేడుకకు హాజరైన ప్రముఖ సంఘ సేవకులు...



**శివంపేట,ఫిబ్రవరి12 (సూర్యరేఖ)**శివంపేట మండల కేంద్రానికి రాజ పేట రజిని–రాజు దంపతుల కుమారుడు శివాంష్ మొదటి పుట్టినరోజు వేడుకకు ప్రముఖ సంఘ సేవకులు హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్,శివంపేట పాలకవర్గ సభ్యులు, పీఎంజి యువజన సభ్యులు పాల్గొన్నారు..

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య..




**కొల్చారం,ఫిబ్రవరి12(సూర్యరేఖ) :** కొల్చారం మండలంలోని కిస్టాపూర్ గ్రామానికి చెందిన మల్కే సత్యనారాయణ (37) తీవ్ర మనస్థాపం చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గత ఐదు సంవత్సరాల నుండి తన వద్ద నుండి భార్య వెళ్లిపోవడంతో కుమారుడిని తన వద్ద ఉంచుకున్నాడు. తాను బాధపడుతూ తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న కొల్చారం ఎస్సై ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని విచారణ చేయుచున్నామని ఎస్సై మొహమ్మద్ మొయినుద్దీన్ తెలిపారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ కేంద్రంల వద్ద మూడంచల భద్రత ఏర్పాటు..

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున,విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు..







**నారాయణపేట(ధన్వాడ),ఫిబ్రవరి12 (సూర్యరేఖ)** జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల, పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ కేంద్రాలను గురువారం నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పరిశీలించారు.స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచల భద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నారాయణపేట మక్తల్, కోస్గి,మద్దూర్ మున్సిపాలిటీల కౌన్సిలర్ల ఓట్ల లెక్కింపు సందర్భంగా నాలుగు కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.శుక్రవారం నిర్వహించనున్న ఓట్ల లెక్కింపును దృష్టిలో ఉంచుకుని స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.స్ట్రాంగ్ రూమ్ వద్ద,సిసి కెమెరాలు,ఆర్మ్డ్ పోలీస్,సివిల్ పోలీసులతో మూడంచల భద్రత ఏర్పాటు చేసి ప్రవేశనిష్క్రమణ మార్గాల వద్ద సీసీ కెమెరాలు ద్వారా నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనుమతి లేని వ్యక్తులు స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వద్దకు చేరకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అభ్యర్థులు,వారి ఏజెంట్లు మరియు ఇతరులు పోలీసులు సూచించిన ప్రదేశాల్లోనే వాహనాలను పార్క్ చేయాలని సూచించారు. కౌంటింగ్ సెంటర్‌లోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.

**-విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు..**

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని పేర్కొన్నారు.అలాగే కౌంటింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144)సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలెవరు గుంపులు గుంపులుగా ఉండరాదని, గెలిచిన వారికి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని మోడల్ కండక్ట్ కోడ్ అయిపోయిన తర్వాత పోలీసుల పర్మిషన్ తీసుకొని విజయోత్సవ ర్యాలీలు నిర్వహించుకోవాలని ఎస్పీ తెలిపారు. కౌంటింగ్ సెంటర్లలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ టేబుళ్ళ,అభ్యర్థుల ఏజెంట్లకు కేటాయించిన స్థానాలు మీడియా పాయింట్ మరియు మౌలిక సదుపాయాలపై అధికారులతో చర్చించారు. లెక్కింపు ప్రక్రియ ఎన్నికల నియమావళి ప్రకారం పారదర్శకంగా,సజావుగా జరిగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 550మంది పోలీసులతో నాల్గు కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు ప్రజలు,అభ్యర్థులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం**

**కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలి..**

**టీయూసిఐ జిల్లా కార్యదర్శి బోయిన్ పల్లి రాము**




**నారాయణపేట(ధన్వాడ),ఫిబ్రవరి12(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్, విద్యుత్ చట్టాన్ని రద్దు చేయాలని,ఈ చట్టాలు కార్మిక వర్గానికి,దేశ రైతంగానికి తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉన్నాయని,అందుకే వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం నారాయణపేట్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్మిక కర్షక ధర్నాలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం,టీయూసిఐ జిల్లా కార్యదర్శి బోయిన్ పల్లి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కోడ్స్ అమలులోకి వస్తే కార్మికుల హక్కులు కాలరాయబడతాయని,ఉద్యోగ భద్రత కోల్పోతారని,పని గంటలు పెరుగుతాయి, వేతనాలు మరియు సామాజిక భద్రత హక్కులు తగ్గిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు.వివిధ రంగాల్లో పనిచేస్తున్న కోట్లాది కార్మికులకు ఈ లేబర్ కోడ్స్ శాపంగా మారనున్నాయి.యూనియన్ హక్కులను నిర్వీర్యం చేయడం,సమ్మె హక్కుపై ఆంక్షలు విధించడం కాంట్రాక్ట్ విధానాన్ని ప్రోత్సహించడం వంటి నిబంధనలు కార్మిక వ్యతిరేక ధోరణిని స్పష్టంగా అర్థమవుతుందని వివరించారు.కార్మిక సంఘాలు ప్రజాసంఘాలు ఉద్యోగ సంఘాలు ఈ లేబర్ కోడ్స్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని, కార్మికుల అభిప్రాయాలను పట్టించుకోకుండా, సంప్రదింపులు లేకుండా తీసుకొచ్చిన ఈ చట్టాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను పట్టించుకోకపోతే భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీయూసిఐ జిల్లా ఉపాధ్యక్షులు బి.నర్సింహా, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గోవిందారాజు, పిఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయ,సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్,జిల్లా నాయకులు కాశీనాథ్,ఏఐయూకెఎస్ జిల్లా కార్యదర్శి యాదగిరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, ఏఐపికెఎమ్ఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజలయ్యగౌడ్,గ్రామ పంచాయతీ అంగన్వాడీ, ఆశ వర్కర్స్,రైతులు, వ్యవసాయ కార్మికులు,ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేత కాలేరు జై నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

**300 మంది మున్సిపల్ కార్మికులకు గిఫ్ట్ ల పంపిణీ, అల్పాహారం ఏర్పాటు..**





**ఉప్పల్,ఫిబ్రవరి12(సూర్యరేఖ)**ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి అదేశాలు మెరకు దివంగత ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి 79వ జయంతిని హబ్సిగూడ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు కాలేరు జై నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బండారి రాజారెడ్డి చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు.రాజారెడ్డి జయంతి సందర్భంగా మున్సిపల్ కార్మికులకు సుమారు 300మందికి అల్పాహార విందుతో పాటు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి బండారి రాజిరెడ్డి తనయుడు బండారి జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ,హబ్సిగూడ బీఆర్ఎస్ నాయకులు మహిళ నాయకురాళ్లు బండారి రాజారెడ్డి, అభిమానులు కార్యకర్తలు,అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) కమిషనర్‌గా నియమితులైన వినయ్ కృష్ణరెడ్డికి అభినందనలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) కమిషనర్‌గా నియమితులైన వినయ్ కృష్ణరెడ్డికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం కలిసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వినయ్ కుమార్ రెడ్డి సమర్థవంతమైన నాయకత్వంలో ఎంఎంసి పరిధిలో పరిపాలన మరింత ప్రభావవంతంగా సాగుతూ,ప్రజల సంక్షేమానికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. తన నూతన బాధ్యతల్లో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఎం ఎంసి కమిషనర్ వినయ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచిన చల్మెడ



**నిజాంపేట,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల్లో భాగంగా నిజాంపేట మండలం చల్మెడ గ్రామ కబడ్డీ క్రీడాకారులు ఘన విజయం సాధించడం జరిగింది.కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను గ్రామ సర్పంచ్ బొమ్మల మల్లేశం,తోపాటు పలువురు అభినందించారు.ఇలాగే క్రీడల్లో రాణిస్తూ మండలానికి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షపతి మైపాల్ కాకి శ్రీనివాస్ కబడ్డీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్లను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్**





**మేడ్చల్,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** కార్మిక వర్గానికి పెను సవాల్ గా మారిన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా అన్నీ ట్రేడ్ యూనియన్లు ఇచ్చిన పిలుపులో భాగంగా మేడ్చల్ సర్కిల్ కేంద్రంలో అన్ని కార్మిక సంఘాలు అధ్వర్యంలో జరిగిన సమ్మెను స్ట్రైక్ విజయవంతం చేయటం జరిగిందని బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్ అన్నారు.అనేక ఫ్యాక్టరీలు స్వచ్ఛందంగా మూసుకున్నారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి సంబు ప్రభాకర్ మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్చి 4 కోడ్ ల కిందికి తీసుకువచ్చి, యాజమాన్యలకు,మల్టీ నేషనల్ కంపెనీలకు అనుకూలంగ మార్చారన్నారు.ఇది కాకులను కొట్టి గద్దలకు పెట్టడమే అన్నారు.అనేక సంవత్సరాలు గా పోరాడి సాధించుకున్నా హక్కులను హరించి వేస్తున్నారన్నారని ఈ 4 కోడ్ లను ఉపసంహరించుకోకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌విఎల్ ప్రధాన కార్యదర్శి నర్సిహ్మా చారి,షీలా ఫోమ్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ సిరాజుద్దీన్. శ్రీనాథ్, భీము నాయుడు,ఎన్.ప్రభాకర్,జె.ఎర్రయ్యా సాయి,మల్లేష్, సంతోష్ రాజేష్ యాదవ్,అనిల్ యాదవ్,మధు, జోగారావు ఇంతియాజ్, రియా మయూర కంపెనీ జనరల్ సెక్రటరీ సంతోష్,రాణే సురేష్,శేఖర్ తడితరులు పాల్గొన్నారు.

# సమ్మె విజయవంతం

## సిఐటియు జిల్లా కోశాధికారి నర్సమ్మ




**కౌల్చారం,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** కేంద్ర కార్మిక సంఘాలు,రైతు వ్యవసాయ కార్మిక సంఘాల,సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుమేరకు మెదక్ జిల్లా కౌల్చారం మండల కేంద్రం లో తహసీల్దార్ కార్యాలయం వద్ద సభ జరుపుకొని మహా ర్యాలీగా వెళ్ళి రాస్తారోకో చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి కే నర్సమ్మ మాట్లాడుతూ...కేంద్ర బిజెపి ప్రభుత్వం అత్యంత ప్రమాదకరమైన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు తెచ్చి కార్మిక వర్గంపై యుద్ధం చేస్తుందని మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని,పారిశ్రామిక రంగాన్ని దివాలా తీయించడానికి,కార్మికులను కట్టు బానిసలుగా మార్చడానికి,ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరించ డానికి,బ్యాంకులను కుదించడం, ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ బహుళ జాతి కంపెనీలను ఆహ్వానించి దేశ సంపాదన మొత్తం విదేశాలకు కట్టబెట్టడానికి,ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాడని,ఎనిమిది గంటల పనిని పెంచడం కనీస వేతనాలు లేకుండా యాజమాన్యాలు మోసం చేయడానికి,సంఘం పెట్టుకునే హక్కులు,పోరాడే హక్కులు,భేరసారాల హక్కులు హరిస్తున్నాడని బ్రిటిష్ వాడిచ్చిన సమ్మె హక్కు, సంగం పెట్టుకునే హక్కును కూడా కాలరాయడాన్ని, ఉద్యోగ కార్మిక వర్గం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ఈ సమ్మె దేశభక్తి పూరితమైన సమ్మె అని కొనియాడారు. ఈ సమ్మెలో 35 కోట్ల మంది కష్టజీవులు పాల్గొన్నారని,జిల్లాలో పలు పరిశ్రమలు బ్యాంకులు షాపింగ్ మాల్లు ఇతర వాణిజ్య సంస్థలు మూతపడ్డాయని సుమారు 50 కోట్ల రూపాయలు నష్టపోయారని పెట్టుబడుదారులకు, కార్పొరేట్లకు విదేశీ బహుళ జాతి కంపెనీలకు లాభాలు చేకూర్చడమే ధ్యేయంగా లేబర్ కోడ్లు తెచ్చాడని మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా14 గంటలు పని బిజెపి పాలిత రాష్ట్రాల్లో తెచ్చాడని,సంఘం లేకుండా చేయడం పోరాడే హక్కులు నిర్వీర్య పరిచడం పీఎఫ్, ఈఎస్ఐ,బోనసు గ్రాటిటీ పెన్షన్లపై దాడి చేయడం అత్యంత దుర్మార్గం అన్నారు.మోడీ గో బ్యాక్,బిజెపి డౌన్ డౌన్,బిజెపి పాలసీలు వెనక్కి తీసుకోవాలనీ,లేబర్ కోట్లు రద్దు చేయాలని విబిజి రాంజీ చట్టాన్ని ప్రసాదించాలని విత్తన సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు,హెల్పేర్లు,ఆశ నాయకులు కార్మికులు,గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఎఫ్‌డీసీ కళాశాలలో సైనిక సిబ్బందితో ప్రేరణాత్మక సమావేశం







**ఉప్పల్,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** విద్యార్థుల్లో సైన్యంలో చేరాలనే ప్రేరణ కల్పించేందుకు ఎల్ఎఫ్‌డీసీ కళాశాలలో సైనిక సిబ్బందితో ఒక ప్రేరణాత్మక సమావేశం నిర్వహించబడింది.గోల్డెన్ జూబ్లీ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మెకానైజ్డ్ ఇన్‌ఫాంట్రీ రెజిమెంట్‌కు చెందిన సుబేదార్ గణేష్ యాదవ్(టీమ్ ఇన్‌చార్జ్), మిషన్ నిరంతర్ మిలాప్ 1.0ఫేజ్ 2,సదర్న్ జోన్ బృంద సభ్యులుగా హాజరై పీపీటీ ప్రెజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. సుబేదార్ యాదవ్ ప్రసంగం శిస్సు,ధైర్యం,దేశ సేవ యొక్క ప్రాముఖ్యతను స్పష్టంగా వివరించి విద్యార్థులను ఎంతో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమం లో మాజీసుబేదార్ మేజర్ శ్రీనివాసరావు సరనమ్ (ఈ ఎస్ఎంఎన్ సిసి పిఐ స్టాఫ్,1టి ఆర్మ్డ్ స్క్వాడ్రన్ ఎన్ సీసీ.సికింద్రాబాద్ (గ్రూప్)కూడా పాల్గొని తన విలువైన అనుభవాలను పంచుకున్నారు. ఉదయం10 గంటల నుంచి 11గంటల వరకు జరిగిన ఈ పరస్పర చర్యాత్మక సమావేశం ద్వారా విద్యార్థులు సాయుధ దళాల్లో వృత్తిగా చేరేందుకు ప్రోత్సాహం పొందారు. కార్యక్రమం ముగింపులో ఎల్ఎఫ్‌డీసీ డైరెక్టర్ రేవ్.బ్రో.జాన్ ఆంటనీ కల్లారాకల్, ప్రిన్సిపల్ జయంతి రెడ్డి,సైనిక సిబ్బందిని ఘనంగా సత్కరించారు.

# బస్తీ బాటతో పటాన్ బస్తి సమస్యల పరిష్కారానికి అభివృద్ధి పనులు ప్రారంభం







## నెమలి అనిల్ కుమార్ కు బస్తీ ప్రజలు సన్మానం

**ఉప్పల్,ఫిబ్రవరి12 (సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పటాన్ బస్తీ గత పదేళ్లుగా అభివృద్ధికి దూరంగా మిగిలిపోయిన ప్రాంతంగా మారింది.డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడం తాగునీటి సౌకర్యం లేకపోవడం, ప్రాథమిక వసతుల కొరతతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ పరిస్థితిని గమనించిన కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తమ బస్తీబాట పర్యటన సందర్భంగా పటాన్ బస్తీ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. బస్తీ వాసులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను తన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే స్పందించిన నెమలి అనిల్ కుమార్,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పాటు ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి సమన్వయంతో సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. డ్రైనేజీ సమస్య పరిష్కారం, తాగునీటి సరఫరా మెరుగుదల మౌలిక వసతుల కల్పన దిశగా ఇప్పటికే పనులు మొదలయ్యాయి. ఈ కృషికి గుర్తింపుగా పటాన్ బస్తీ వాసులు గురువారం నెమలి అనిల్ కుమార్ ని ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.తమ సమస్యలు పరిష్కారం అవుతున్నందుకు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ..."ప్రజల సమస్యలే నా రాజకీయ అజెండా..బస్తీల అభివృద్ధే నా లక్ష్యం.ప్రజల కోసం నా పోరాటం నిరంతరం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. బస్తీ ప్రజల కష్టాలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తున్న నెమలి అనిల్ కుమార్ కృషికి పటాన్ బస్తీ ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాంద్ర శ్రీకాంత్ రెడ్డి సీనియర్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్ సురేష్ గౌడ్,మహిళా నాయకురాళ్లు ఇష్రాత్ బానో బస్తీ వాసులు హైదర్ భాయ్ రెహ్మాన్ అలీ ఆర్షద్ ఇబ్రహీం అలీం షరీఫ్ భాయ్ మొయిన్ బాబు సురేష్ నసీం నజీమ్ పర్వీన్ నసీం నదీమ్ భాయ్ షహీన్ బేగం గౌసియా పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ గంధం జోష్న నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి 79వ జయంతి వేడుకలు





**ఉప్పల్,ఫిబ్రవరి12 (సూర్యరేఖ)** దివంగత నేత ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి 79వ జయంతి మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరావు అధ్వర్యంలో హైరాబాద్ పబ్లిక్ స్కూల్ దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పండ్లను పంపిణీచేసి అక్కడ నుంచి నెహ్రూనగర్ అంగన్వాడీ సెంటర్ దగ్గర పిల్లలకు కేక్ మరియు చాక్ లెట్ పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి,పాలకూరి శ్రీకాంత్,సురం శంకర్,చాంద్ పాషా,కొప్పు నర్సింగ్ రావు సంబటి నరేష్,శంకర్అన్న ప్రశాంత్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,ఆపిల్ శ్రీను మారుతీ కిట్టు,మోహన్ బాబు,జేసీబీ రాజు సంధ్య లక్ష్మి,వెంపటి శ్రీను మనీష్ సాగర్ మద్దూరి శ్రీనివాస్ చేగురి శ్రీను టోనీ మందపాటి శ్రీనివాస్ రామచంద్ర చారి,గోపి చారి రవి గౌతమ్ లడ్డు మున్నా ముకేశ్,ప్రేమ్ తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం..

153 మంది సిబ్బందితో ఓట్ల లెక్కింపు..

ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** మున్సిపాలిటిలు,మున్సిపల్ కార్పొరేషన్ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి,ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీ లలో ఓట్ల లెక్కింపు కోసం అలియాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన మజీద్పూర్ లోని శ్రీటి చైతన్య హైస్కూల్ లో,మూడు చింతలపల్లి మున్సిపాలిటీకి సంబంధించి జగగన్ గూడాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో,ఎల్లంపేట్ మున్సిపాలిటికి సంబంధించి బైబిల్ కాలేజీలలో 14టేబుళ్లతో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని గురువారం జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు.ఒక్కొక్క టేబుల్ కు ఒక సూపర్ వైజర్,ఇద్దరు అసిస్టెంట్లతో కలిపి మొత్తం153 సిబ్బందితో ఉదయం 8గంటల నుండి మొదలు పెట్టి ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.లెక్కింపు ప్రక్రియ మొత్తం సిసి కెమెరాల పర్యవేక్షణలో గట్టి బందోబస్తు మధ్య నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజల ప్రశాంతతకు ఎటువంటి భంగం వాటిల్లకుండా, ముందస్తు భద్రతలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండడానికి లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాలలో 500రేడియస్ లోపల ఐదుగురికి మించి గుమిగూడరాదని, నిబంధనలు అతిక్రమించినట్లయితే చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.

## ఈబోట్ ప్లేస్ ఇన్నోవిటీలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన స్లేట్ పాఠశాల..

ఎక్సలెన్స్ స్కూల్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం మాపాఠశాలకు ఎంతో గర్వకారణం..



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి12(సూర్యరేఖ)** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక రోబోటిక్స్ పోటీలలో అనేక పాఠశాలలు పాల్గొన్నప్పటికీ,మంచిర్యాల జిల్లా జన్నారం మండలానికి చెందిన స్లేట్ ఎక్సెలెన్స్ విద్యార్థులు తమ ప్రతిభ,సృజనాత్మకత మరియు సాంకేతిక నైపుణ్యాలతో అందరినీ ఆకట్టుకుని రాష్ట్రంలో 1వ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈ పోటీకి సంబంధించిన ఆన్‌లైన్ పరీక్ష జనవరి 10వ తేదీన నిర్వహించబడింది.ఆ పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచి మా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో విజయం సాధించారని గురువారం పాఠశాల చైర్మన్ ఎ.శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఆంక్షలు

మద్యం దుకాణాలు బంద్..
పోలీస్ కమిషనర్



**ఖమ్మం,ఫిబ్రవరి13(సూర్యరేఖ)** మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా లెక్కింపు కేంద్రాల వద్ద ఆంక్షలు విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఆంక్షలు 13వ తేదీ ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ విధించినట్లు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద నిషేధిత కర్రలు,లాఠీలు పేలుడు పదార్థాలు, ఆయుధాలతో తిరగడాన్ని నిషేధించారు.మైకులు, మ్యూజిక్ సిస్టమ్ ప్రసంగాలు చేయడం,నిషేధిత ఫోటోలు, సింబల్స్ ప్లకార్డులు ప్రదర్శించకూడదని ఆదేశించారు. ఎలాంటి ర్యాలీలు ధర్నాలు బహిరంగ సభలు సమావేశాలు నిషేధమని ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడరాదని పేర్కొన్నారు. రోడ్లు మరియు బహిరంగ ప్రదేశాలలో గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు డీజేలు పెట్టుకోవడం,టపాసులు కాల్చడంపై నిషేధం విధించామని తెలిపారు. ఎవరైనా నిబంధనలు పాటించకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు,మిలటరీ,ఎలక్షన్ అధికారులకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. అదేవిదంగా ఓట్ల లెక్కింపు సందర్భంగా శుక్రవారం ఉదయం 8:00 గంటల నుండి ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు ఖమ్మం జిల్లా పరిధిలోని ఏదులాపురం, మధిర,వైరా సత్తుపల్లి, కల్లూరు మునిసిపాలిటీ కౌంటింగ్ సెంటర్ పరిధిలో వైన్ షాపులు,బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలలో భాగంగా మూసివేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.నిబంధనలు పాటిస్తూ కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు.

# పుర పోలింగ్ లో గెలిచేదెవరు.?
# నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం..







**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో రెండవసారి నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో అభ్యర్థుల బవితవ్యం నేడు తేలనుంది.మొత్తం 22 వార్డుల గాను నిర్వహించిన ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ,ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ,భారతీయ జనతా పార్టీ ప్రధాన పార్టీలుగా పాల్గొనగా ఒక్క స్థానంలో బిఎస్పి ఇతర ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎన్నికల పోటీలో పాల్గొన్నారు.ఈ ఎన్నికల్లో ఓటర్ల నాడిని మాత్రం పసిగట్టడంలో విఫలమయ్యారనే చెప్పవచ్చు. ఓటర్లు మాత్రం అభ్యర్థులు నారాజ్ చేయకుండా ఇరువైపుల ప్రచార కార్యక్రమంలో పాల్గొనడంతో అభ్యర్థులు సైతం ఓటర్లు ఎటువైపు ఉన్నారనేది అంచనా వేయలేని పరిస్థితులు ఏర్పడ్డాయి.కానీ గెలుపు మాదేనంటూ ఎవరికి వారు అంచనాలు వేసుకుంటూ ధీమాను వ్యక్తం చేస్తున్నారు. 14 కేంద్రాల్లో 45 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయగా 22 వార్డుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవారం నిర్వహించిన ఎన్నికల బ్యాలెట్ బాక్స్ లను పోలీస్ బందోబస్తు మధ్య స్థానిక ఆర్ కేసిఓఏ క్లబ్ స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు.ఈ సందర్భంగా ఓట్ల లెక్కలకు సంబంధించిన పనులను అధికారులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ...13వ తేదీ శుక్రవారం నిర్వహించే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమవుతుందని,ఇందులో వార్డ్ నుండి పోటీ చేసిన అభ్యర్థి,పోలింగ్ ఏజెంట్, ఎలక్షన్ ఏజెంట్ ఈ ముగ్గురికి మాత్రమే అవకాశం కల్పిస్తున్నామని,లోనికి సెల్ ఫోన్లను అనుమతించమని స్పష్టం చేశారు.ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో 24మంది సూపర్వైజర్,44 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు,12 మంది ఆర్ఓ,24 మంది ఎఆర్ఓ,25 మున్సిపల్ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ ఎస్సై శ్రీధర్ మాట్లాడుతూ. రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశానుసారం ఏసీబీ రవికుమార్ పర్యవేక్షణలో ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు100 మందితో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.గేట్ పాస్ ఉన్నవారిని మాత్రమే లోనికి రావడానికి అనుమతిని ఇస్తామని వారు ఎటువంటి మొబైల్స్ లోపటికి తీసుకురావద్దని తెలిపారు.గెలిచిన అభ్యర్థులు ప్రమాణ స్వీకారం ఉన్నందున ఈనెల 16వ తేదీ వరకు ఎన్నికల నియమావళి ఎలక్షన్ కోడ్ అమలులో ఉంటుందని,అందుకు అందరూ సహకరించాలని కోరారు.

# శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి







జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,ఆర్ -సెటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లా లోని నస్పూర్ లో ఏర్పాటుచేసిన శిక్షణ సంస్థను జోనల్ కార్యాలయం చీఫ్ జనరల్ మేనేజర్ ఎం. రవీంద్రబాబు,కరీంనగర్ రీజనల్ హెడ్ అపర్ణరెడ్డి,ఆర్ -సెటి సంచాలకులు ఆశిష్ వార్లే, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతిలతో కలిసి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మంచిర్యాల ప్రాంతంలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణను అందించి ఉపాధి కల్పించే దిశగా అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో టాస్క్ కేంద్రం ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి శిక్షణ కోర్సులలో నిరుద్యోగ యువతకు నైపుణ్యత కల్పించడం జరుగుతుందని,రోబోటిక్, మిషనరీస్, ఎలక్ట్రికల్ ఇతర కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని యువత స్వయం ఉపాధి పొందాలని,శిక్షణలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.యువతకి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం ద్వారా లబ్ధిదారులకు 2లక్షల రూపాయల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## లంచ్ లోపు 34వార్డుల ఫలితాలు ప్రకటిస్తాం..

మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి



**బెల్లంపల్లి,ఫిబ్రవరి12 (సూర్యరేఖ)** బెల్లంపల్లి, ము న్సిపాలిటీలో జరిగిన ఎన్నికల కౌంటింగ్ రేపు ఉదయం 7గంటలకు ప్రారంభమవు తుందని మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి తెలిపారు.లంచ్ సమయానికి ముందే 34వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల ఫలితాలను ప్రకటించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.కౌంటింగ్ ప్రక్రియను రెండు దఫాలుగా నిర్వహిస్తున్నామని మొదట1వ వార్డు నుంచి 17వ వార్డుల వరకు కౌంటింగ్ చేపట్టి, అనంతరం18వ వార్డు నుంచి 34వ వార్డుల వరకు కౌంటింగ్ కొనసాగిస్తామని వివరించారు.కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిషనర్ సంపత్ రెడ్డి కోరారు.

## ఫాగింగ్ వాహనాన్ని ప్రారంభించిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** బీరప్పగడ్డ డివిజన్లో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలను ఇబ్బంది పెడుతున్న సమస్య నుంచి విముక్తి కల్పించేందుకు బీరప్పగడ్డ డివిజన్ సీనియర్ నాయకులు ఇర్షాద్ ఖాన్ తన వంతు ప్రయత్నాన్ని ప్రారంభించారు.దోమల నివారణ కోసం సొంతంగా ఫాగింగ్ మిషన్ అందుబాటులోకి తెచ్చారు.ఫాగింగ్ మిషన్ వాహనాన్ని గురువారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. బీరప్పగడ్డ డివిజన్లో ప్రజలు దోమలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, దోమల నివారణకు డివిజన్ లో ప్రతి బస్తీలో మరి కాలనీలలో ఫాగింగ్ చేపట్టాలని ఉప్పల్ నియోజవర్గంకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఇర్షాద్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈర్షద్ ఖాన్ చిలకనగర్ డివిజన్ ఇంచార్జ్ ఆకిటి ఆగంరెడ్డి,మోషిన్,అఫ్జల్,అన్వర్,ఆసిఫ్ ఆమీర్ యాసిన్ నవీద్ పాండు జునైడ్ పవన్ జయమ్మ అనిత అశూక బీరప్పగడ్డ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఓట్ల లెక్కింపుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి..

కలెక్టర్ కుమార్ దీపక్





**బెల్లంపల్లి,ఫిబ్రవరి12 (సూర్యరేఖ** రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బెల్లంపల్లి బజార్ ఏరియాలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కౌంటింగ్ హాళ్లు,టేబుళ్ల అమరిక,భద్రతా ఏర్పాట్లు,సీసీ కెమెరాల వ్యవస్థ,సిబ్బంది నియామకం వంటి అంశాలను అధికారులతో కలిసి సమీక్షించారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలని,ప్రతి టేబుల్ వద్ద నియమిత సిబ్బంది జాగ్రత్తగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థుల ఏజెంట్లకు కూడా అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని,ప్రజలు కూడా శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తే ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా పూర్తవుతుందని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.

# అశ్రునయనాల మధ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రొండ మల్లారెడ్డి అంతిమయాత్ర





**అనారోగ్యంతో మృతి చెందిన పూడూర్ అయ్యప్ప స్వామి ఆలయ ధర్మకర్త రొండ మల్లారెడ్డి కడసారి వీడ్కోలుకు హాజరైన అశేష జనవాహిని**

**మేడ్చల్,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పూడూరు అయ్యప్పస్వామి ఆలయ ధర్మకర్త రొండ మల్లారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు.గురువారం ఆయన పార్థివ దేహానికి ప్రముఖులు మాజీ మేడ్చల్ ఎమ్మెల్యేలు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి,మలిపెద్ది సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ రాముల్ నాయక్ రాష్ట్ర త్రిసభ్య బేవరేజ్ కమిటీ సభ్యులు రెడ్డెంగారి నవీన్ రెడ్డి, నాయకులు హరివర్ధన్ రెడ్డి,నక్క ప్రభాకర్ గౌడ్ తదితరులు విచ్చేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన నివాసం నుండి సాగిన అంతిమయాత్రలో కడసారి చూసేందుకు అభిమానులు,ప్రజలు భారీగా తరలివచ్చారు. పూడూరు గ్రామంలో ఆయన చేసిన సేవలను గుర్తుకు చేసుకుంటూ ఆయన అభిమానులు కన్నీరు పెట్టుకున్నారు. పూడూర్ గ్రామాన్ని ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చడంలో మల్లారెడ్డి పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. ఆలయాలకు దానధర్మాలు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం కష్టాలలో ఉన్నావారికి ధైర్యం చెప్పి ముందుండి నడిపించే నాయకుడిగా ఉండేవాడని అలాంటి నాయకుడు మృతి చెందడం జీర్ణించుకోలేకపోతున్నామని ఆయన అభిమానులు తెలిపారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరితో కలిసి మెలిసి ఉండేవాడని అన్నారు. అంతిమయాత్రకు భారీగా హాజరైన జనాలతో పూడూరు గ్రామం ఓ కన్నీటి సంద్రంగా మారిందని తన అభిమానులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్,మండల అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,రమణారెడ్డి మాజీ సర్పంచులు ఎన్. నర్సింహారెడ్డి సురేంవిఘ్నేశ్వర్దర్ ముదిరాజ్,దుడ్డు



సంజీవ రావు,కోలా స్రవంతి వెంకటేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు,మాజీ కౌన్సిలర్లు సాయిపేట శ్రీనివాస్,రామన్నగారి మణికంఠ గౌడ్,జకట దేవ ఎల్లంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి రెడ్డి,నాయకులు బాల్ రెడ్డి,సింగరేణి పోచయ్య,సారా ముత్యాల గౌడ్ అక్రమ పాషా సింగిరెడ్డి నరేందర్ రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి గ్రామస్తులు కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# సమ్మె సైరన్ తో నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి





**కార్మికుల ఐక్యతను చాటిన దేశవ్యాప్త సమ్మె**

**మందమర్రి,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐఖ్య కార్మిక సంఘాల ఆద్వర్యంలో గురువారం చేపట్టిన దేశవ్యాప్త సమ్మె విజయవంతమైంది.కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా 29చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా అమలు చేయడాన్ని నిరసిస్తూ మందమర్రి ఏరియాలోని గనులు,వివిధ విబాగాల సింగరేణి కార్మికులు పెద్దఎత్తున తమ విధులకు గౌర్హాజరై సమ్మెలో పాల్గొని కార్మికుల ఐక్యతను చాటారు. దీంతో ఏరియా గురువారం తొలి,రెండవ షిఫ్టులలో పూర్తి స్థాయిలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. దాదాపు మూడో షిఫ్ట్లోనూ ఇదే ప్రభావం ఉంటుందని ఐఖ్య కార్మిక సంఘాల నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ...కార్మిక వర్గ ప్రయోజనాల కోసం దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో సుమారు 30 కోట్ల మంది సంఘటిత అసంఘటిత కార్మికులు పాల్గొని కార్మికుల ఐక్యతను మరోసారి చాటారని తెలిపారు. బ్రిటిష్ హయాంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న అనేక హక్కులను హరించేందుకు కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తుందని,ఇదే అమలు జరిగితే కార్మిక వర్గం సుదీర్ఘకాలం పోరాడి సాధించుకున్న హక్కులను కోల్పోవడమే కాకుండా కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెండవసారి కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంటులో 29చట్టాలను 4లేబర్ కోడులుగా చేసి కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నారని కార్మిక సంఘాలు లేకుండా పోరాడి సాధించుకున్న 8గంటల పని దినాలను 12 గంటలుగా మారుస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులకు అమ్ముకుంటున్నారని ధ్వజమెత్తారు. తక్షణమే 4లేబర్ కోడ్ విధానాలను వెనక్కు తీసుకొని పోరాడి సాధించుకున్న 29 చట్టాలనే అమలు చేయాలని,లేని పక్షంలో ఆందోళనలు నిరసనలు నిరవధిక సమ్మె చేసైనా సరే హక్కులు సాధించుకుంటామని నాయకులు తెలియజేశారు. కార్మికులకు అండగా ఉన్న కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసి కార్మికులను విదేశీ పెట్టుబడిదారుల క్రింద బానిసలుగా మార్చేందుకు కార్మికులకు చట్టాలు లేకుండా కోడ్లుగా మార్చి కార్మిక వర్గాన్ని శ్రమదోపిడికి గురిచేయడానికి చూస్తున్నారని, చివరకు సమ్మె చేస్తే జరిమానాలు జైలు శిక్షలు వేసే విధంగా చేస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ కార్మికులు సమ్మెలో పాల్గొని కార్మికుల ఐక్యతను చాటారని సింగరేణి సంస్థను కాపాడుకోవాలంటే ఇదే స్ఫూర్తితో, కార్మికులను కలుపుకుని హక్కుల సాధనకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, సిఐటియు, టీబీజీకేఎస్ జేఏసీ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జ్యోతి బుద్ధప్రకాష్





**మందమర్రి,ఫిబ్రవరి12(సూర్యరేఖ)**సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీగా నియుక్తులైన డాక్టర్ జ్యోతి బుద్ధప్రకాష్ గురువారం ఉదయం హైదరాబాద్ సింగరేణి భవన్ లో అధికారిక బాధ్యతలు స్వీకరించారు.సింగరేణి భవన్ కు విచ్చేసిన ఆయనకు సంస్థ జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ మార్కెటింగ్)తాడబోయిన శ్రీనివాస్ స్వాగతం పలికారు.అనంతరం ఛైర్మన్ కార్యాలయంలో అధికారిక బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు డైరెక్టర్ (ఆపరేషన్స్)ఎల్ వి సూర్యనారాయణ,డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)కె. వెంకటేశ్వర్లు డైరెక్టర్ (పర్సనల్ & ఫైనాన్స్) గౌతం పొట్రు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్)బి. వెంకన్న ఛైర్మన్ కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు సింగరేణి సంస్థ పైన సంక్షిప్తంగా వివరించారు. డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ 2002 బ్యాచ్ కి చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి ఇప్పటివరకు ఆయన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యదర్శిగా పని చేశారు.గతంలో రాష్ట్ర ప్రణాళికాశాఖ కార్యదర్శిగా విశిష్ట సేవలు అందించారు.అంతకుముందు సింగరేణి బొగ్గు గనులు విస్తరించి ఉన్న ప్రాంతాల్లో కూడా వివిధ హోదాల్లో పని చేశారు.ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ గానూ,భద్రాచలం ఐటిడిఏ పీఓగా కూడా బాధ్యతలు నిర్వహించారు.సీనియర్ అధికారిగా పేరున్న డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ సింగరేణి సంస్థ ఛైర్మన్ గా బాధ్యతలను స్వీకరించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.

## మున్సిపల్ ఎన్నికల్లో 80శాతం మున్సిపాలిటీలు,7 కార్పొరేషన్లు కాంగ్రెస్ వే..



**నాంపల్లి,హైదరాబాద్, ఫిబ్రవరి12(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతోందని కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ లంగర్ హౌజ్ డివిజన్ యువజన నాయకుడు బోగి సాయికిరణ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లంగర్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బోగి సాయికిరణ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గల 116మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో జరిగిన పోలింగ్ తీరును పరిశీలిస్తే సుమారు 80శాతం స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అధిక్యం సాధించబోతోందని ఆయన పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజా పాలన ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు పట్టణ ఓటర్లు పట్టం కట్టారని ఆయన తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి తీసుకుంటున్న వేగవంతమైన నిర్ణయాలు,పారదర్శక పరిపాలన,సామాజిక న్యాయానికి కట్టుబడి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పట్ల విశ్వాసాన్ని మరింత బలపరిచాయని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారనే విషయాన్ని ఈ ఫలితాలు స్పష్టం చేస్థాయిని బోగి సాయికిరణ్ తెలిపారు.

## ఒత్తిడిని అధిగమించి 10లో మెరుగైన ఫలితాలు సాధించాలి..

**ప్రముఖ పారిశ్రామికవేత్త రమేష్ గౌడ్**



**వెల్దుర్తి,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** పదవ తరగతి చదివే విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని యూనివర్సల్ వాటర్ కెమికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖవ్యాపారవేత్త నల్లచెరువు రమేష్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త పాఠశాల పూర్వ విద్యార్థి నల్లచెరువు రమేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ...పదవ తరగతి విద్యార్థులకు రమేష్ గౌడ్ ఒక మంచి రోల్ మోడల్ అని రమేష్ గౌడ్ కష్టపడి చదివి జీవితంలో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించారని తెలిపారు. ఆయన విద్యకు ఇచ్చే ప్రాధాన్యత క్రమశిక్షణ మంచి విలువలు ఆయనను ప్రత్యేకంగా నిలిపాయని అన్నారు. కనుక విద్యార్థులు రమేష్ గౌడ్ లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు రమేష్ గౌడ్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహారెడ్డి,చార్లెస్ అమూల్య, జయసుధ,పద్మజ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల గుండెల్లో పరుగులు..




**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి 12 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల గుండె జల్లుమంటుందని ఒక పార్టీ ప్రజ ప్రతినిధి అన్నారు. అది నిజమా అబద్దమా అని ఎన్నికలలో తిరిగిన ప్రజలలో వచ్చిన టకు విధంగా సర్వేలు ఉంటాయి. కానీ 13వ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం నుండి గుండె పరుగు తీస్తుంది. ఎందరో పార్టీ ప్రజ ప్రతినిధులు ఫోన్లు చేసుకుంటూ నా వార్డులో ఏ విధంగా ఉంటుంది. నాపై ప్రజలు విశ్వాసంతో ఉన్నారా లేరా ఎన్ని ఓట్ల మెజార్టీతో గెలుస్తాను అనే అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. కొంతమంది ప్రజాప్రతినిధులు నేను చేసిన మంచి పని ప్రజల దృష్టికి వెళ్లిందా లేదా అనే ప్రశ్నించుకుంటున్నారు కొంతమంది. ఎన్నికలలో ఓటు వేసేటందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు వస్తే నువ్వు ఏం చేసావు అని అభ్యర్థులను ప్రశ్నించారు. అపార మేధావిక కలిగి అభివృద్ధి పనులు ముందుండే నాయకులు ఉండి కూడా పనిచేయని రోజుల్లో విద్యార్హత లేనివాడు గెలిచే భవితవ్యంపై ఏర్పడబోతోంది.

# మూసీ భూసేకరణ ప్రక్రియ ప్రారంభం

**హైదరాబాద్ :** మూసీ నదిని ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా కీలక ప్రాజెక్టు చేపడుతున్న తెలంగాణ సర్కార్.. దానికి సంబంధించి కీలక చర్యలు చేపట్టింది. ఈ ప్రాజెక్టులో అతి ముఖ్యమైన భూసేకరణ ప్రక్రియనుప్రారంభించింది. 50 ఎకరాల భూమిని సేకరించేందుకు చర్యలు చేపట్టింది. భూ సేకరణకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసిన సర్కార్.. అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని పేర్కొంది. మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపింది.మూసీ సుందరీకరణ కోసం కంకణం కట్టుకున్న రేవంత్ రెడ్డి సర్కార్.. ఆ దిశగా కీలక ముందడుగు వేసింది. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు సంబంధించి కీలక అప్‌డేట్‌ను అధికారులు వెల్లడించారు. మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ ప్రక్రియను మొదలుపెట్టింది. ఈ నేపథ్యంలోనే మూసీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు భూసేకరణ కోసం.. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఆర్‌డీసీఎల్) కీలక ప్రకటన చేసింది. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న వారు ఏవైనా అభ్యంతరాలు ఉంటే.. నిర్ణీత గడువులో తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.ఫేజ్ 01 కింద.. హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు మొత్తం 9.2 కిలోమీటర్ల మేర భూ సేకరణ చేయనున్నారు. ఫేజ్ 02 లో భాగంగా ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు ఉన్న 11.8 కిలోమీటర్ల భూమిని సేకరించనున్నారు. హైదరాబాద్ జిల్లా గోల్కొండ మండలం.. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలో ఉన్న భూముల సేకరణ కోసం తాజాగా ఎంఆర్‌డీసీఎల్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగానే సుమారు 50 ఎకరాలకు పైగా భూమిని సేకరించేందుకు అధికారులు



చర్యలు చేపట్టారు.మార్కెట్ విలువ ఆధారంగా భూమిని ఇచ్చే యజమానులకు పరిహారం ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఇందులో భాగంగానే వారి భూమి పట్టాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్లకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చింది. ఇక అభ్యంతరాల కోసం గడువు ప్రకటించిన ప్రభుత్వం.. ఆలోగా ఏదైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే ఆయా భూముల సర్వే నంబర్లు.. గ్రామాల వారీగా పూర్తి లిస్ట్‌ను విడుదల చేసింది.భూ సేకరణ చట్టం-2013 నిబంధనల ప్రకారం ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను చేపట్టనుంది. మొత్తం 4 జిల్లాల పరిధిలో భూసేకరణ చేపట్టనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల పరిధిలో మూసీ డెవలప్‌మెంట్ పనులు చేపట్టనున్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల పరిధిలో.. 14 మండలాల్లోని మొత్తం 46 గ్రామాల్లో పలు దశల వారీగా మూసీ అభివృద్ధి పనులను చేపట్టనున్నారు

# మంచిర్యాల జిల్లాలో కొర్రమీను క్లస్టర్

**అదిలాబాద్ :** తెలంగాణలో కొర్రమీను క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మంచిర్యాల జిల్లాలో ఈ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లోక్‌సభలో స్పష్టం చేశారు. దాంతో పాటుగా హైదరాబాద్ నగరంలో అతిపెద్ద హోల్‌సేల్ చేపల మార్కెట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇవి అందుబాటులోకి వస్తే తక్కువ ధరకే చేపలు దొరకనున్నాయి.తెలంగాణకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో ప్రత్యేకంగా కొర్రమీను క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దాంతో పాటుగా నాలుగు పట్టణాల్లో ఫుడ్ స్ట్రీట్ల ఏర్పాటుకు సాయం చేస్తామంది. ఈ మేరకు లోక్‌సభలో కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ స్పష్టం చేశారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన ఆయన ప్రధాన మంత్రి మత్స్య యోజన కింద తెలంగాణలో రూ.196.80 కోట్ల విలువైన ప్రతి పాదనలకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. రాజధాని హైదరాబాద్ నగరంలో అత్యాధునిక హోల్‌సేల్ చేపల మార్కెట్, మంచిర్యాల జిల్లాలో కొర్రమీను ఉత్పత్తి, ప్రాసెసింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారుఇక రాష్ట్రంలోని మరో నాలుగు పట్టణాల్లో హెల్తీ అండ్ హైజీనిక్ ఫుడ్ స్ట్రీట్స్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర మంత్రి ప్రతాప రావు జాదవ్ ప్రకటించారు. బీఆర్‌ఎస్ ఎంపీ సురేష్ రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానం ఇచ్చారు. హైదరాబాద్ శివారు నార్సింగి, వరంగల్, నల్లగొండ, సిద్దిపేటలో జాతీయ ఆరోగ్య మిషన్ కింద వీటిని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఒక్కో ఫుడ్ స్ట్రీట్‌కు రూ.కోటి చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని పత్తి రైతుల కోసం సీసీఐ కొనుగోలు కేంద్రాల సంఖ్యను కూడా పెంచినట్లు కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గరీటా వెల్లడించారు. ఓబీసీ రిజర్వేషన్లకు సంబంధించిన వార్షిక ఆదాయ పరిమితిని



పెంచే ప్రతిపాదన ఏదీ తమ వద్ద లేదని కేంద్ర మంత్రి బీఎల్ వర్మ వెల్లడించారు.కాగా, హైదరాబాద్ నగరంలో అతిపెద్ద చేపల మార్కెట్, మంచిర్యాలలో కొర్రమీను క్లస్టర్ ఏర్పాటు చేయటం ద్వారా తక్కువ ధరకే చేపల లభించే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం తెలంగాణలోని చెరువులతో పాటు ఏపీ సముద్రతీరం నుంచి ఎక్కువగా చేపలు వస్తుంటాయి. అయితే సుదూర ప్రాంతాల నుంచి చేపలు దిగుమతి చేసుకుంటుండటం వల్ల చేపల ధరలు ఎక్కువగా ఉంటున్నారు. అతిపెద్ద హోల్‌సేల్ మార్కెట్లు అందుబాటులోకి వస్తే భోజన ప్రియులకు తక్కువ ధరకే చేపలు దొరకనున్నాయి

# సెంటిమెంట్ అస్త్రంగా మార్చుకున్న బీఆర్ఎస్

**నిజామాబాద్ :** తెలంగాణలో జిల్లాల పునర్విభజనపై వేస్తామని ప్రకటించిన జుడీషియల్ కమిషన్ ప్రకటన అధికార పక్షానికి ఒక రకంగా సెల్ఫ్ గోల్‌గా మారింది. అశాస్త్రీయంగా ఏర్పడిన జిల్లాలను రేషనలైజేషన్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినప్పుడే, విపక్షాలకు ఒక బలమైన రాజకీయ అస్త్రం దొరికింది. ముఖ్యంగా భూపాలపల్లి వంటి జిల్లాల రద్దుపై బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నా, ప్రభుత్వం చాలా కాలం పాటు మౌనం వహించడం వ్యూహాత్మక తప్పిదంగా మారింది. రద్దు ఉండదని ఇప్పుడు ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటిస్తున్నప్పటికీ, అప్పటికే జరగాల్సిన రాజకీయ నష్టం జరిగిందన్నది విశ్లేషకుల అభిప్రాయం.జిల్లాలను మార్పు చేసేందుకు కమిటీ వేస్తామని ప్రభుత్వం ప్రకటించిన వెంటనే, బీఆర్ఎస్ దీన్ని ఒక సెంటిమెంట్ అస్త్రంగా మలుచుకుంది. మేము తెచ్చిన జిల్లాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తోంది అంటూ ప్రజల్లో భావోద్వేగాల రాజకీయం చేయడంలో గులాబీ దళం సఫలమైంది. భూపాలపల్లి వంటి సున్నితమైన ప్రాంతాల్లో ఈ ప్రచారం క్షేత్రస్థాయిలో బలంగా చొచ్చుకుపోయింది. ప్రజల్లో సెంటిమెంట్ గూడుకట్టుకున్న తర్వాత ఇప్పుడు జిల్లాల రద్దు ఉండదు అని ప్రకటించడం, "నష్టం జరిగిన తర్వాత మేల్కొనడం లాంటిదేనని భావిస్తున్నారు. అసలు ఉనికిలో లేని సికింద్రాబాద్ జిల్లా గురించి కూడా ప్రచారం జరిగిందంటే, ప్రభుత్వం తన విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎంతటి వైఫల్యాన్ని మూటగట్టుకుందో అర్థమవుతోందన్న నిరాశ కాంగ్రెస్ క్యాడర్‌లో కనిపిస్తోంది. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గతంలో జిల్లాల ఏర్పాటు అశాస్త్రీయంగా జరిగిందని, దానిపై అధ్యయనం అవసరమని పేర్కొన్నారు. ఈ అస్పష్టతే



విపక్షాలకు వరంగా మారింది. ఏ జిల్లాను రద్దు చేస్తారో లేదా వేటిని విలీనం చేస్తారో స్పష్టత ఇవ్వకపోవడం వల్ల సామాన్య ప్రజల్లో అనుమానాలు తలెత్తాయి. ఇప్పుడు రద్దు చేయబోమని చెబుతున్నా, భవిష్యత్తులో అడ్మినిస్ట్రేటివ్ రేషనలైజేషన్ పేరుతో మార్పులు చేస్తారేమో అన్న భయం ప్రజల్లో పూర్తిగా తొలగిపోలేదు. ప్రభుత్వ వైఖరిలో ఉన్న ఈ సందిగ్ధత భవిష్యత్తులో పాలనాపరమైన ఇబ్బందులకు దారితీసే అవకాశం ఉందిఏదైనా ఒక సున్నితమైన అంశంపై సోషల్ మీడియాలో, క్షేత్రస్థాయిలో తప్పుబట్టే ప్రచారం జరుగుతున్నప్పుడు ప్రభుత్వం వెంటనే స్పందించకపోవడం అతిపెద్ద లోపం. సమస్య జటిలమై, ప్రజల సెంటిమెంట్‌తో ముడిపడినప్పుడు ఇచ్చే వివరణలు అపరాధ రుసుము చెల్లించినట్టుగా ఉంటా యి తప్ప, పూర్తిస్థాయి భరోసాను ఇవ్వలేవు. మున్సిపల్ ఎన్నికల వేళ ఈ జిల్లాల అంశం ప్రతికూల ప్రభావం చూపుతుందన్న భయంతోనే ప్రభుత్వం ఇప్పుడు నాలిక కరుచుకుని వెనక్కి తగ్గుతోందనే సంకేతాలు వెళ్తున్నాయి. బీఆర్ఎస్ చేసిన సెంటిమెంట్ రాజకీయం ఎంత మేర ప్రజల్లో ప్రభావం చూపుతుందన్నదానిపై మున్సిపల్ ఫలితాల్లో మార్పులు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

## అందరూ సమానమే...

**- నూతన గ్రామసభలో సర్పంచ్ యాబన్న గారి రవితేజ రెడ్డి**



**కొల్చారం,ఫిబ్రవరి12(సూర్యరేఖ):** కొల్చారం మండలంలోని పైతర గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ యాబన్నగారి రవితేజ రెడ్డి అధ్యక్షతన గురువారం పైతర గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎలక్షన్లప్పుడే పోటీ తప్ప ఇప్పుడు గ్రామ ప్రజలు నాకు అంత సమానమే అని ఆయన అన్నారు.ఏ ఆపద వచ్చిన అందరూ నాతో చెప్పాలని,ఎలక్షన్లో వచ్చినప్పుడే పార్టీలు అని ఇప్పుడు అందరూ నాకు సమానమేనని సర్పంచ్ రవితేజ రెడ్డి తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం నాతోపాటు ప్రజలు కూడా సహకారం ఉండాలని ఆయన తెలిపారు. గ్రామంలో సిసి రోడ్లు,మురికి కాలువలు అలాగే వరి కోత వచ్చినప్పుడు వడ్లు ఆరబోయడానికి స్థలాన్ని కూడా చూస్తామని ఆయన తెలిపారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు లేకుండా పార్టీల కతీతంగా గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దడం కొరకు ముందుకు వెళ్దామని గ్రామ సర్పంచ్ యాబన్నగారి రవితేజ రెడ్డి అన్నారు.గ్రామంలో సిసి రోడ్లు నూతన వాటర్ ట్యాంక్,పారిశుద్ధ్యం గురించి బీసీ కాలనీలో అంగన్వాడీ బిల్డింగ్ విషయాల గురించి ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుధాకర్,మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గ్రామ సెక్రెటరీ ప్రశాంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ధీమాలో మూడు పార్టీలు

**చైర్మన్ కుర్చీ తమదేనంటూ ఉత్సాహం**

**రామాయంపేటలో అర్థం కాని ఓటర్ల నాడి,ఎగ్జిట్ పోల్స్**

**రామాయంపేట,ఫిబ్రవరి12(సూర్యరేఖ) :** రామాయంపేట మున్సిపల్ ఎన్నికలు ఎంతో రసవత్తరంగా జరిగాయి.నామినేషన్ల ప్రక్రియ మొదలుకొని ప్రచారాలు,పోలింగ్ వరకు అధికార కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ బిజెపి అభ్యర్థులు 12 వార్డులలో తమ అభ్యర్థులను నిలబెట్టడం జరిగింది.అన్ని పార్టీల నాయకులు ప్రచారాల్లో జోరుగా పాల్గొనడం జరిగింది.బిజెపి అభ్యర్థుల ప్రచారానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,మెదక్ ఎంపీ రఘునందన్ రావు,పలువురు రాష్ట్ర జిల్లా నాయకులు సైతం తరలివచ్చి ఎన్నికల ప్రచారంలో పాల్గొని పార్టీ కార్యకర్తలతో పాటు ఓటర్లలో జోష్ నింపారు.అలాగే అధికరా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు క్షణం కూడా తీరిక లేకుండా మున్సిపల్ పై దృష్టి సారించి విస్తృత ప్రచారాలు చేశారు.బిఆర్ఎస్ తరపున మాజీ మంత్రి హరీష్ రావు,మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ చేరి సుభాష్ రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ కాంటారెడ్డి తిరుపతిరెడ్డితో కలిసి ప్రచారం ముగింపు చివరి తేదీ భారీ కార్నర్ సభ ఏర్పాటు చేసి క్యాడర్లో జోష్ నింపారు.ఆయన సభకు తరలివచ్చిన జనాలను చూసి క్యాడర్లో సైతం ఉత్సాహం పెరగడం గెలుపు ధీమా ముఖంలో కొట్టొచ్చినట్లు కనపడింది.

**అతిపెద్ద సవాల్గా తీసుకున్న ఎన్నికలు ఇవి...**

కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పార్టీల వారు కౌన్సిలర్ అభ్యర్థుల మొదలుకొని జిల్లా,రాష్ట్ర నాయకులు ఎన్నికల్లో గెలుపు పెద్ద సవాలుగా తీసుకోవడం గమనార్హం.ఎట్టి పరిస్థితుల్లో అధికార పార్టీని మున్సిపల్ చైర్మన్ పదవి దక్కకుండా ఉండేందుకు బిఆర్ఎస్,బిజెపి పార్టీలు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేశారు.అంతేకాకుండా సొంతంగా తమ సత్తా చాటి కీలకంగా మారడానికి బిజెపి సర్వశక్తులు ప్రయత్నం చేసింది.గతంలో అధికారంలో ఉన్న తాము చేసిన అభివృద్ధి పనులు గెలిపిస్తాయని బిఆర్ఎస్ ధీమాతో ఉంది.మొత్తానికి రామయంపేట ఎన్నికల్లో ఈ మున్సిపల్ ఎన్నికలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ఓటర్లు నాడి సైతం ఎవరికి అర్థం కాని విధంగా ఎన్నికల్లో స్పష్టంగా కనబడింది.

## పెద్ద శంకరంపేట్ లీగల్ సెల్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు...

**కూకట్పల్లి కోర్టు ఐక్యతకు ఆప్యాయతకు నిదర్శనం...**




**రామాయంపేట,ఫిబ్రవరి12(సూర్యరేఖ) :** పెద్ద శంకర్ పేటకు చెందిన న్యాయవాది బి.రాజేష్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని పలువురు సీనియర్ న్యాయవాదులు కూకట్పల్లి ఆవరణలో ఆయన జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు.సీనియర్ జూనియర్ న్యాయవాదులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.న్యాయవాది రాజేష్ కుమార్ తొలి తెలంగాణ మలిదశ ఉద్యమం నుండి కూకట్పల్లి బార్ అసోసియేషన్ లో బార్ కమిటీలలో వైస్ ప్రెసిడెంట్గా జాయింట్ సెక్రెటరీగా తన సేవలందించారని సీనియర్ న్యాయవాదులు అన్నారు.అనంతరం రాజేష్ అడ్వకేట్ మాట్లాడుతూ..తన తోటి న్యాయవాదులు నాయక జన్మదిన వేడుకలను ఎంత ఘనంగా నిర్వహించినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,